ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




బుధవారం 29 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 113
Wednesday 29 July 2026 | Vol.No 28 Issue No .113
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..

- ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది
- కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం
- హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు
- కావాలనే సోషల్ మీడియాతో దుష్ప్రచారాలు
- ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,జూలై28 : హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట,బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మిగతా 2లో..

ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను

## కఠినంగా శిక్షించాలి

- అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య
- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి
- కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూలై28 : ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ మిగతా 2లో..



తెలంగాణకు 11.56 లక్షల

## ఇండ్లు కేటాయించండి

- స్థానిక అవసరాలకు తగినట్లు వీబీ జీ రామ్ జీలో పనులు చేర్చండి...
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



మిగతా 2లో..

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

- ప్రజలు స్వాగతిస్తుంటే..వీరు విమర్శిస్తున్నారు
- నీట్‌పై కేంద్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించింది
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,జూలై28 : హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు మిగతా 2లో..

## రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

- వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్న రైతునేస్తం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




హైదరాబాద్,జూలై28 : రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మిగతా 2లో..

భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో

## రీ-సర్వే కీలక ఘట్టం

- ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
- రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నిర్ధేశించిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం



హైదరాబాద్,జూలై28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల మిగతా 2లో..

నీట్ అరెస్ట్‌లపై సుప్రీం

## కీలక ఆదేశాలు

- మైనర్లు, నేరచరిత లేని వారిని వదిలేయండి
- విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం



న్యూఢిల్లీ,జూలై28 : పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే మిగతా 2లో..

## హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

- హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారిదే
- హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్



హైదరాబాద్,జూలై28 :పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు. ఆవిధంగా పనిచేయాలని సూచిస్తున్నాను. నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్ధవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , మిగతా 2లో..

భవిష్యత్‌లో పేపర్ లీకులకు

## అడ్డుకట్ట

- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్
- లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు..పది కోట్ల జరిమానా
- గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు
- లోక్‌సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ,జూలై28 : భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ మిగతా 2లో..

పరీక్షల సంస్కరణల బిల్లుకు

## మద్దతు ఇస్తాం

- గతంలో జరిగిన తప్పులపై వివరణ ఇవ్వాల్సిందే
- మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు
- అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



న్యూఢిల్లీ,జూలై28 : మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త మిగతా 2లో..

ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు

## స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

- రాష్ట్రంలో అమలుకు సన్నాహాలు
- 1000 మి మార్టుల ఏర్పాటుకు కేంద్రం సహకారం
- రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం ఉండేలా చర్యలు
- ఢిల్లీ పర్యటనలో పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్

మిగతా 2లో..





పెదపెంకి అభివృద్ధి పనుల్లో

## నాణ్యతా లోపాలపై పవన్ కళ్యాణ్ అసంతృపి

- క్వాలిటీ కంట్రోల్ అధికారుల నివేదిక ఆధారంగా కాంట్రాక్టర్‌పై చర్యలకు ఆదేశం
- సంబంధిత రోడ్ల బిల్లులు నిలిపివేయాలని ఆదేశించిన ఉప ముఖ్యమంత్రివర్యులు

అమరావతి, జులై 28 : పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పెదపెంకి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ మిగతా 2లో..

## అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

- ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా
- దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ



అమరావతి, జూలై 28 : కాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ- ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ రోగుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ- ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు. ఆర్టిఫీషియల్ మిగతా 2లో..

## హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది. శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు. రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు. శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు. శాసనసభ చట్టాల ద్వారానే కాకుండా ఆ చట్టాలను రూపొందించే సభ్యుల ప్రవర్తన, నిబద్ధత మరియు వ్యవహార శైలి ద్వారా కూడా అంచనా వేయబడుతుందని స్పీకర్ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించడం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నమ్మకాన్ని బలోపేతం చేయడం అనే ఉద్యేశ్యంతోనే ప్రపంచ వ్యాప్తంగా పార్లమెంటరీ వ్యవస్థలో నైతిక విలువల కమిటీ అనే వ్యవస్థ అభివృద్ధి చెందింది. రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. గత ప్రభుత్వంలో రూల్స్ బుక్ ను మార్చివేశారు. శాసనసభను సమర్ధవంతంగా నడపడానికి కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలిసి నూతన నిబంధనలతో రూల్స్ బుక్ ను రూపొందించాలి. శాసనసభ కమిటీలు ఇతర రాష్ట్రాలలో కూడా స్టడీ టూర్ చేసి ఆయా రాష్ట్రాల శాసనసభలలో అమలవుతున్న నిబంధనలను పరిశీలించాలి, వారి సలహాలు తీసుకోవాలని నా సూచన అని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఉండే విదంగా ఎథిక్స్ కమిటీ సూచనలు ఉండాలన్నారు. కమిటీల చైర్మన్లు మాట్లాడుతూ... శాసనసభ మాపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ సభ గౌరవాన్ని పెంచుతామని తెలిపారు.

## పెదపెంకి అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలపై పవన్ కళ్యాణ్ అసంతృపి

కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత పనుల బిల్లులను వెంటనే నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెదపెంకి గ్రామంలో నిర్మించిన కొన్ని సిమెంట్ రోడ్లలో పగుళ్లు ఏర్పడిన విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఈ అంశంపై రాష్ట్ర స్థాయి చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారిని పెదపెంకి గ్రామానికి పంపించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. తనిఖీల్లో ఐదు సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపాలు ఉన్నట్లు వెల్లడైంది. క్వాలిటీ కంట్రోల్ అధికారులు సమర్పించిన నివేదిక ఆధారంగా సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని పవన్ ఆదేశించారు. ఈ సందర్భంగా పెదపెంకిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌తో పాటు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెదపెంకిలో చేపట్టిన రోడ్లు, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పెదపెంకిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణ బాధ్యతలను స్థానిక శాసనసభ్యులు కూడా తీసుకోవాలని సూచించారు.

## భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఏ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్‌లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..

హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై సమీక్షిస్తామని చెప్పారు. కబ్జాకోరులు ఫేక్ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా సిబ్బంది విధి. బతుకమ్మకుంటను కబ్జా చేస్తే రక్షించారు.. దానిపై కోర్టుకెళ్లారు. బతుకమ్మకుంటలో బీఆర్ఎస్ నేత 10 ఎకరాలు కబ్జా చేశాడు. కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆ నేత పూల వర్షం కురిపించాడు. కబ్జాదారులను కాపాడేందుకు డబ్బు ఖర్చు చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. హైడ్రాపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం‘ అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు. కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరపున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ పక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్-జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్-జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

## ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు

## ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

అమరావతి, జులై 28 : ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు స్టీమ్ రైస్ అందించడం ద్వారా వారికి పౌర సరఫరాల శాఖ సేవలను మరింత చేరువ చేయొచ్చు. దీనిద్వారా ప్రజలకు నాణ్యమైన బియ్యం అందడంతో పాటు, బియ్యం అక్రమ రవాణా నిరోధానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనికి కేంద్ర పౌర సరఫరాల శాఖ సహకారం ఎంతో అవసరం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన ఢిల్లీలో కేంద్ర పౌర సరఫరాల శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషితో పాటు శాఖ ఉన్నతాధికారులను వరుసగా కలిశారు. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఎఫ్) ఎండీ అనీస్ జోసఫ్‌ని కలిసి రాష్ట్రంలో 1000 “మీమార్టు” ల ఏర్పాటుపై తగిన సహకారం కోరుతూ ఎంఓయూ చేసుకున్నారు. అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ జాయింట్ సెక్రటరీ రవిశంకర్, పాలసీ అండ్ ఎఫ్సీఐ జాయింట్ సెక్రటరీ శిఖాని కలిశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మనోహర్ సీఎంఆర్ సేకరణ, స్టీమ్ రైస్ పంపిణీ, మీ మార్టుల ప్రారంభం, రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతులు వంటి అనేక అంశాలను చర్చించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి

## భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక

## పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

బిల్లులు తీసుకురావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత , దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లోక్‌సభ స్థానాలు పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అవి అమలు కాలేదన్నారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్నే అమలు చేయని ప్రభుత్వం.. కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేసి, ఆ తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఆ గడువును పొడిగించిందని వివరించారు. ఈ కాలంలో దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. కానీ ఉత్తర భారతంలోని రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని సోదాహరణగా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. నిన్న హైకోర్టు హైడ్రా అనేది 9 తలల విష సర్పం అని చెప్పింది. ముఖ్యమంత్రి ఇంతకంటే చెంపపెట్టు ముఖ్యమంత్రికి ఏముంటుంది.. సిగ్గుండాలని బీఆర్ఎస్

## రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో

## అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

ఇంటెలిజెన్స్ , నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ , ఆధునిక జన్యుచికిత్సా విధానాల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం

అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనులవిషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరి శీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కొట్టేయాలనుకునే సంస్థలమీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని సీఎం తెలిపారు. సక్రమంగా ఉన్న వాళ్లకు బకాయిలుచెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, మా ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్

రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక పాయింట్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలను చేపడుతున్న విషయాన్ని కేంద్ర మంత్రివర్యుల వద్ద మనోహర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావల్సిన అనుమతులు, సహకారం, పెండింగ్ నిధుల విషయాలను ప్రత్యేకంగా మంత్రివర్యుల ముందుంచారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాల్లో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్టీమ్ రైస్ వాడకం ద్వారా అందుతున్న నాణ్యమైన భోజనంపై సానుకూలత ఉందని, దీన్ని ప్రజాపంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేసి పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని ఓ జిల్లాలో మొదలుపెట్టేలా అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రివర్యుల నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు మనోహర్ తెలిపారు. బియ్యం సంచులపై ఆర్ఎఫ్ఐడీ ను ముద్రించడం ద్వారా అక్రమ రవాణా అరికట్టడానికి దోహదపడుతుందని, దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో అమలు చేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం అందిస్తే, ప్రజా పంపిణీలో మంచి ఫలితాలు ఉంటాయని, దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ అంశాలపై కేంద్ర మంత్రివర్యులతో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మనోహర్ వెంట పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు ఉన్నారు.

సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులతోపాటు పలు ఐటీ సంస్థల అంశాలను కేంద్రమంత్రితో చర్చించారు. అనంతరం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావుతో కలిసి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. బడాబాబులను మాత్రం వదిలిపెట్టి గరీబోళ్ల ఇండ్ల మీద పడి.. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఇల్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెరువులో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర మంత్రులు వివేక్, శాసనమండలి చైర్మన్ గుత్తు సుఖేందర్ రెడ్డి, రాష్ట్రంలో ఇంకా కీలక నేతలు చాలా మంది బిల్డింగులన్నీ చెరువుల్లో, శిఖాల్లో ఉన్న వాటిని మాత్రం హైడ్రా ముట్టదని కేటీఆర్ అన్నారు. కబ్జాకోరులని ముఖ్యమంత్రి అంటున్నరు. అందరికంటే పెద్ద కబ్జాకోరులే మీ అన్నదమ్ములు కదా.. అందరికంటే ఎక్కువ ఆస్తి దోస్తున్నది.. అందరికంటే ఎక్కువ విధ్వంసం చేస్తున్నది మీ మంత్రులు కదా..? కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టింది నీ మంత్రులు కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయిన నాడు రాష్ట్రంలో నిషేధిత భూముల ఎంతంటే మొత్తం 16 లక్షల ఎకరాలు.. ఇవాళ అది కోటి ఎకరాలకు చేరుకుంది. ఏ కారణం చేత కోటి ఎకరాలు పెడుతున్నరు. 30 శాతం కమిషన్ తీసుకోవడం లేదా..? మీ మంత్రులు.. అని ప్రశ్నించారు. కబ్జాకోరులు, భూదందాలు చేసేది.. భూమిని భూహారతిలాగా మింగుతున్నది నీ ప్రభుత్వం, నీ మంత్రులు కాదా..? ప్రజలకు తెల్వదా..? అని అన్నారు. హైడ్రా పేరుతో నువ్వు సృష్టిస్తున్న అరాచకం కొన్ని వేల ఇండ్లు హైదరాబాద్‌లో కూలగొట్టి ఒక ఇటుక పెట్టకుండా.. ఇల్లు కట్టకుండా విధ్వంసం సృష్టించి రియల్ ఎస్టేట్‌ను సృష్టించి నువ్వు డబ్బులు సొమ్ము చేసుకుంటున్నవ్ అంటూ మండిపడ్డారు. పెద్ద పెద్ద బిల్డర్లు ఇవాళ చెరువుల్లో ఇండ్లు, బిల్డింగులు కడుతుంటే నీకు కనబడదు. కానీ ఇవాళ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నవ్. అందుకే మేమనేది హైడ్రా అనేది బ్లాక్‌మెయిలింగ్ ఎక్స్‌టార్షన్ టూల్ ఆఫ్ రేవంత్ రెడ్డి. అందుకే మా ప్రభుత్వం వచ్చిన మొదటి రోజే హైకోర్టు చెప్పిన విధంగా దాన్ని ఎత్తి బంగాళాఖాతంలో పడేస్తామన్నారు.

రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది. వైద్య రంగంలో పరిశోధనలకు క్వాంటంవ్యాలీ సేవలు ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయో టెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యం లాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన కాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్,

భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీవంతపాడుతోందని సీఎం మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిలపై బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఎందుకు మాట్లాడడం లేదని సీఎం ప్రశ్నించారు. కూటమిప్రభుత్వం ఉన్న ఏపీలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సూచిస్తున్ ట్లు సీఎం తెలిపారు. గత ప్రభుత్వం బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజుల మొత్తం అదే సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని, అడ్వాన్స్‌డ్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.2,200 నుంచి రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కుఅవసరమవుతాయని సీఎం అన్నారు. క్రమంతప్పకుండా వాటిని చెల్లించేందుకు తమప్రభుత్వం ప్రణాళికలు రచించుకుందని, భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య రాష్ట్రంలో ఉండదని సీఎం స్పష్టం చేశారు.

## నీట్ అరెస్టులపై సుప్రీం కీలక ఆదేశాలు

విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది. ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

## తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

న్యూఢిల్లీ,జూలై28 : తెలంగాణకు ప్రధానమంత్రిఆవాస్ యోజన-గ్రామీణ్ కింద 11,56,915 ఇండ్లను కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాతపేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కృషి భవన్ లో ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి మంగళవారంసమావేశమయ్యారు. ఈ సందర్భంగాఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వివరించారు. గత ప్రభుత్వం వినియోగించుకోకపోవడంతో రాష్ట్రంలో గతపదేళ్లుపేదలు సొంత ఇళ్లు నిర్మించుకోకపోవడంతో, ఇప్పుడు తీవ్ర డిమాండ్ నెలకొందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించిన ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినసర్వేలో11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు సీఎం తెలిపారు. సాధ్యమైనంతత్వరగాతెలంగాణకు ఇళ్లు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. ల్నినోనేపథ్యంలోవికసిత్భారత్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)లో (వీబీ జీ రామ్ జీ) అదనపు పనులు చేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పనులు లేనందున ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలకు జీవనోపాధులు మెరుగు పర్చేందుకు, పంటల వైవిధ్యీకరణ ప్రోత్సాహానికి అదనపుపనులనుచట్టంలోచేర్చాలని సీఎం కోరారు.రైతులు తమ భూముల్లో కూరగాయలపందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల అభివృద్ధి, మల్బరీ తోటల సాగు, పట్టు పురుగుల పెంపకం షెడ్లు, ఇళ్ల సమీపంలో ఆకు కూరలు, కూరగాయలతోటలు, వెదురు వనాలు పెంచుకునే పనులనువీబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రి చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండ ప్రాంతాలతో పాటు కొండ వాలుల్లో నీటి నిల్వ చేసుకునే కందకాలు, ఇప్పటికే ఉన్న ప్లాంటేషన్లు, పండ్ల తోటల్లో తేమ రక్షణకుకందకాల నిర్మాణం, వరదలు, ఇసుక మేటలతోదెబ్బతిన్న భూముల పునరుద్ధరణకు అవసరమైన పనులు వీబీ జీ రామ్ జీలోచేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఉపాధి హామీ పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణ సమయంలో90 రోజుల వరకు పనులు చేసే అవకాశం ఉండేదని సీఎం తెలిపారు. వీబీ జీ రామ్ జీ లోనూ అందుకు అనుమతి ఇప్పించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి కోరారు. స్థానిక అవసరాలకుతగినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే ఇతర పనులను విబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ÷ఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేంనరేందర్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, సురేష్ షెట్కార్, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, సెక్టరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ ఉన్నారు.

ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు. ఏపీలో సంజీవని ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్యారోగ్య రంగంలో మరింత వేగంగా ట్రాన్సఫర్మేషన్ జరగాల్సి ఉందని తెలిపారు. కేన్సర్ తో పాటు ఇతర వ్యాధులపై కూడా అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి విస్తృతంగా పరిశోధనలు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ జి.సాయి ప్రసాద్, ఆస్ట్రాజెనెకా ఇండియా ఎండీ ఏ. ప్రవీణ్ రావు , స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సంపాదకీయం

హైడ్రా తీరు, కమిషనర్ రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. దీనిపై సమీక్షించుకోవడం, ఆత్మవిమర్శ చేయడం ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యంగా భావించాలి. పెద్దలను వదిలి పేదల ఇళ్లను కూలుస్తున్నారన్న అపప్రథ రాగానే చర్యలు తీసుకుని ఉంటే ఇంతటి అపప్రథ వచ్చేది కాదు. కానీ సిఎం రేవంత్ పదేపదే హైడ్రాను సమర్థిస్తూ వచ్చారు. అయితే హైడ్రా వల్ల మంచి పనులు జరగలేదని చెప్పడానికి లేదు. ప్రభుత్వ భూముల కబ్జా, చెరువుల కబ్జాను తొలగించడం వంటి చర్యలను ప్రజలు సమర్థి÷-తూ వస్తూనే ఉన్నారు. కానీ పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చడాన్ని ఎవరూ సమర్థించరు. పేదలకు గూడు కట్టివాలనుకున్నప్పుడు వారు ఉన్న ప్రాంతాలను వారికే అప్పగించాలి. కానీ వారిని గూడులేని వారుగా చేయడం సరికాదు. హైదరాబాద్‌లోని జలవనరుల రక్షణ, అక్రమార్కుల కబ్జాలోని ప్రభుత్వ స్థలాల సంరక్షణ పేరుతో ప్రభుత్వం గతేడాది జూలైలో జీవో 99 ద్వారా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఫోర్స్–హైడ్రాను ఏర్పాటు చేసింది. ఈ ఏడాది కాలంలో పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులను కాపాడిందనడంలో సందేహం లేదు. అయితే హైడ్రా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టడం వంటి ఉల్లంఘనలు చెడ్డపేరు తెచ్చి పెట్టాయి. చట్టప్రకారం, నిబంధనల మేరకు నడుచుకుని ఉంటే ఇంతగా హైకోర్టు చేత చివాట్లు తినాల్సిన పని వచ్చేది కాదు. హైడ్రా చేస్తున్న పనులపై దాఖలైన వివిధ పిటిషన్ల విచారణ సందర్భంగా హైకోర్ట్ వరుసగా మొట్టికాయలు వేస్తూనే ఉన్నది. తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని హైకోర్టు చెప్పడం ప్రభుత్వాని చెంపపెట్టుగానే భావించాలి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారం ముందు నుంచీ వివాదాస్పదంగానే ఉన్నది. బుల్డోజర్లను ఉపయోగిస్తూ ప్రభుత్వం సాగిస్తున్న కూల్చివేతల విషయంలో ఆయన తీరు పట్ల ప్రజాగ్రహం పెల్లుబుకుతున్నది. న్యాయస్థానాల ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడపట్ల విపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రంగనాథ్‌పై దాఖలైన 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తంచేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఆఫీస్ కోర్ట్ ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని, ఆయనను తప్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలకు ముందు కూడా రంగనాథ్ తీరు పట్ల హైకోర్ట్ పలుమార్లు మొట్టికాయలు వేసింది. ఇటీవలే ఆయన అరెస్ట్‌కు సైతం ఆదేశాలు ఇచ్చి, న్యాయవాదుల విజ్ఞప్తితో విరమించుకున్నది. హైడ్రా అరాచకాలు, రంగనాథ్ ఉల్లంఘనలపై హైకోర్ట్ చాలాసార్లు ఘాటుగానే స్పందించింది. హైడ్రా చర్యలు యుద్ధ పరిస్థితిని తలపించే చర్యలు అని అభివర్ణించింది. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీ చట్టాల ప్రకారం నమోదు చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ లేకపోవడాన్ని ధర్మాసనం గుర్తుచేసింది. హైడ్రా చర్యలు సరైన దిశలో లేవని న్యాయమూర్తి స్పష్టంచేశారు. 2025 ఫిబ్రవరిలోనూ జస్టిస్ లక్ష్మణ్ ధర్మాసనం మరింత తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ముత్తంగి గ్రామంలో ఓ షెడ్‌ను హైడ్రా కూల్చివేసిన తీరును దొంగలముఠా చర్యగా పోల్చింది. రాత్రిపూట రహస్యంగా కూల్చివేతలు జరుగుతున్నాయని, చట్టపరమైన ప్రక్రియను పాటించకపోతే హైడ్రాను మూసివేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. ముందస్తు సమాచారం లేకుండా సెలవు రోజుల్లో ఎందుకు కూల్చివేతలకు పాల్పడుతున్నారని నిలదీసింది. హైడ్రా తీరుపై హైకోర్ట్ పదేపదే మొట్టికాయలు వేస్తున్నా, అధికారుల తీరును తప్పుబడుతున్నా ఆ సంస్థ యథేచ్ఛగానే వ్యవహరిస్తున్నది. దీనిపై ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోక పోవడంతో హైకోర్టు ముందు దోషిగా నిలబడాల్సి వచ్చింది. లోతుకుంటలో హైడ్రా చేపట్టిన కూల్చివేతల పర్వం పరాకాష్టగా చూడాలి. ఏవీ రంగనాథ్‌పై శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన మూడో ధిక్కార పిటిషన్ విచారణ సందర్భంగా జూలై 21న కోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది కూకట్‌పల్లిలోని 13.17 ఎకరాల విస్తీర్ణంలో కూల్చి వేసిన నిర్మాణాలను హైడ్రానే పునరుద్ధరించాలని జూన్‌లో హైకోర్ట్ తేల్చిచెప్పింది. హైడ్రా దుస్సాహసాన్ని న్యాయస్థానం తీవ్రంగా ఖండిస్తున్నదని జస్టిస్ నాగేశ్ భీమపాక నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నాయని చెప్పినప్పటికీ రాత్రంతా కూల్చివేతలు జరుపడమేంటని నిలదీసింది. నిర్మాణాల పునరుద్ధరణకు అయ్యే ఖర్చును అధికారుల వ్యక్తిగత నిధుల నుంచి భరించాలని తేల్చిచెప్పింది. ఇది అరుదైన తీర్పు అని చెప్పవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఓ వృద్ధుడికి చెందిన వ్యవసాయ భూమిలో చేసిన విధ్వంసాన్ని కూడా జస్టిస్ విజయసేన్‌రెడ్డి ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది. రంగనాథ్‌ను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. అడ్వకేట్ జనరల్ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవడంతో ఆ ఆదేశాన్ని వెనక్కి తీసుకున్నది. రంగనాథ్ స్వయంగా కోర్టుకు హాజరు కావాలని తేల్చిచెప్పింది. అదే రోజు సాయంత్రం ఆరున్నర గంటలకు హైకోర్టులో విచారణకు రంగనాథ్ హాజరయ్యారు. అయితే ఆ తర్వాత కూడా హైడ్రా వ్యవహరించే తీరులో మార్పు రాలేదు. హైడ్రా చీఫ్ తానే ఒక చట్టంలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. అయితే, అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తి మేరకు సైనిక సిబ్బంది మోహరింపు ఉత్తర్వులను కూడా హైకోర్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. జలవనరులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అంటూ హైడ్రా చెప్పుకొస్తున్నది. కానీ వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. హైడ్రా అంటే ఉదయం 4 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను కూల్చివేసే సంస్థ అని పేరుమోసింది. కోర్ట్ ఉత్తర్వులను కూడా పట్టించుకోకుండా ధిక్కారణ ధోరణితో ప్రవర్తిస్తూ, ఆ ప్రవర్తననే విజయంగా ప్రచారం చేసుకొనే బృందంగా గుర్తింపు పొందింది.

## హైడ్రా దూకుడుకు హైకోర్టు కళ్లెం !

## ఉప సర్పంచ్లు మరియు వార్డు సభ్యుల సమస్యల పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉప సర్పంచ్ల నిరసన



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 28.(విజన్ ఆంధ్ర )ఉప సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకుకోమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 334 గ్రామ పంచాయతీలకు భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలచే ఎన్నికైన ఉప సర్పంచ్లు మరియు వార్డు సభ్యులము. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు స్థానిక పాలనలో నిరంతరం బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ, మా హక్కులు మరియు సంక్షేమానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన అంశాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు, ప్రస్తుతం ఉప సర్పంచ్లు మరియు వార్డు సభ్యులకు ఎటువంటి గౌరవ వేతనం అందడం లేదనీ. గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ప్రజాప్రతినిధులుగా మా సేవలను గుర్తించి,ఉప సర్పంచ్లకు నెలకు ?5,000వార్డు సభ్యులకు నెలకు ?3,000 కనీస గౌరవ వేతనం మంజూరు చెయ్యాలని,గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన పనులు శిలా పథకంలో ఉప సర్పంచుల పేర్లు కూడా పెట్టాలని డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి అండగా జిల్లా పోలీస్ శాఖ హోంగార్డు కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా బాండ్ అందజేసిన

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల జూలై 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) జోగులాంబ గద్వాల్ జిల్లాలో అనారోగ్య కారణాలతో గత ఏడాది ఏప్రిల్ 18న మృతి చెందిన హోంగార్డు ఎం. ప్రవీణ్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా మొత్తానికి సంబంధించిన బాండ్‌ను జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అందజేశారు. ఈ మేరకు జూలై 22న మృతుడి భార్య వి. కవిత ఖాతాలో రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా మొత్తం జమ కాగా, అందుకు సంబంధించిన బాండ్‌ను హోంగార్డు ఇన్‌చార్జ్ ఆర్ఐ. టి. వెంకటేష్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఎం. ప్రవీణ్ కుమార్ 29 డిసెంబర్ 2003న హోంగార్డుగా విధుల్లో చేరారు. అనంతరం 2021లో నారాయణపేట జిల్లా నుంచి రొటేషన్ పద్ధతిలో జోగులాంబ గద్వాల జిల్లాకు వచ్చి విధులు నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖకు సేవలందించిన ప్రవీణ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఎక్స్గ్రేషియా ఆర్థిక సహాయం కొంత మేరకు అండగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, వారి సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అధికారులు తెలిపారు.

## పక్షులు పర్యావరణ స్పృహపై సైన్స్ ప్రాజెక్టులు నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో జులై 28(విజన్ఆంధ్ర)విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేలా “పక్షులు -- పర్యావరణ స్పృహ” అంశంపై సైన్స్ ప్రాజెక్టులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.మంగళవారం దోమకొండ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి పర్యావరణ స్పృహను పెంపొందించుకుని ప్రకృతి, పక్షుల సంరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. పక్షులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు.సంఖ్యాశాస్త్రాన్ని నిత్య జీవితంలో అన్వయించుకునే విధంగా నేర్చుకోవాలని, పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సమర్థవంతంగా వినియోగించుకొని శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాలలోని వంటగది, మరుగుదొడ్లు, ప్రయోగశాలలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మరుగుదొడ్లను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రయోగశాలల్లో అందుబాటులో ఉన్న పరికరాలను సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.వై. గిరి, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాశాఖాధికారి విజయకుమార్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్. ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగు, జల సంరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో జులై 28 విజన్ఆంధ్ర) రైతుల ఆదాయాన్ని పెంచడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం విజయవంతంగా 100 ఎపిసోడ్‌లను పూర్తి చేసుకుని ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నిపుణుల ద్వారా అవగాహన కల్పిస్తూ వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతోంది.రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు కమిషనర్ అండ్ అగ్రికల్చర్ డైరెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కామారెడ్డి జిల్లా దోమకొండ రైతు వేదికలో వరి ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది కూడా వర్షపాతం తగ్గే అవకాశం ఉందని శాస్త్రీయ అంచనాలు సూచిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు కేవలం వరి పంటపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో సాగయ్యే లాభసాటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.వరి పంట అధిక నీటి వినియోగంతో కూడుకున్నందున వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు, జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల పెసర్లు, కందులు, మినుములు, నూనెగింజల పంటలు, కూరగాయలు, ఉద్యానవన పంటలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ఆదాయంతో పాటు పంట భద్రతను కూడా పొందవచ్చని పేర్కొన్నారు.జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో రైతులు, ప్రజాప్రతినిధులు నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని కోరారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలను పునరుద్ధరించవచ్చని తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీ, మండలానికి పంట కుంటల నిర్మాణ లక్ష్యాలు నిర్దేశించామని, రైతులు తమ పొలాల్లో సుమారు 12ఐ12 మీటర్ల విస్తీర్ణంలో పంట కుంటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఎంపికైన ముగ్గురు ఉత్తమ రైతులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓలు) కూడా శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు.ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఇతర రైతుల్లో అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించిన రైతులను, కార్యక్రమంలో పాల్గొన్న కవులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎస్.వై. గిరి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూలై 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల మండలం చెనుగొనిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం,విద్యా బోధన, తదితర వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పిల్లల పోషణతో పాటు వారి విద్యా పునాదులు బలంగా ఉండేలా అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన బోధన అందించాలని అధికారులను ఆదేశించారు.పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ కేంద్రాల ద్వారానే నిర్మితమవుతుందని అన్నారు. పిల్లలు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య, సామ్ - మామ్ స్టంటింగ్ సమస్యలు ఉన్న చిన్నారులను ముందుగానే గుర్తించి,వారికి ప్రత్యేక పోషకాహారం అందించి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే తల్లిదండ్రులకు సమతుల్య పౌష్టికాహారం,శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన అలవాట్లపై నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లోనే పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను సమర్థవంతంగా బోధించి భవిష్యత్తు విద్యకు బలమైన పునాది వేయాలని ఆదేశించారు. తనిఖీలో భాగంగా పిల్లల బరువును పరిశీలించి, వయస్సుకు అనుగుణంగా ఎదుగుదల ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి,వారి చదువు, ఆటపాటల గురించి అడిగి తెలుసుకున్నారు.పిల్లలు చురుకుగా ఉండడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయులు ఇదే విధంగా బోధిస్తూ పిల్లలను మరింత చురుకుగా,క్రమశిక్షణతో తీర్చిదిద్దాలని సూచించారు.

## అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పేద మహిళ శ్యామలారెడ్డికి ఆర్థిక సహాయం రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,

### రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి



కడప, జూలై 28 (విజన్ ఆంధ్ర)అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర, జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ పట్టణానికి చెందిన పేద మహిళ మర్రివాడ శ్యామలారెడ్డికి 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి చేతుల మీదుగా పెనుగొండ పట్టణంలోని స్థానిక రెడ్డి సంఘం అధ్యక్షులు చిరంజీవి రెడ్డి కార్యాలయం నందు పేద రెడ్డి మహిళా శ్యామలారెడ్డి వారి కుమార్తె రూపాశ్రీ రెడ్డి, కుమారుడు శివకుమార్ రెడ్డి లకు నగదు 35 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్డి కులంలో అనేకమంది చాల పేదవారు ఉన్నారని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమవుతూ ఉన్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద రెడ్డి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. అదేవిధంగా శ్యామల రెడ్డి కుటుంబానికి అఖిలభారత రెడ్డి సంఘం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కుటుంబానికి సహాయపడుతుందని అన్నివేళలా అందుబాటులో ఉంటామని ఆమెకు ఈ సందర్భంగా భరోసా కల్పించారు ఈ సందర్భంగా శ్యామలారెడ్డి మాట్లాడుతూ నాకు యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకొని తనను గుర్తించి ఆర్థిక సహాయం అందజేసిన అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి కి, ఉపాధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డికి సభ్యులకు కమిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెనుగొండ రెడ్డి సంఘం అధ్యక్షులు చిరంజీవి రెడ్డి, కార్యదర్శి నాగిరెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా సెక్రెటరీ అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

### ఫీజు రీఎంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలి బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి




అయిజ జులై 28 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో కేంద్రంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు నరసింహ ముదిరాజ్, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్ర రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుంచి 40 లక్షల మంది విద్యార్థులకు 1500 కోట్ల రూపాయలు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి విద్యార్థులందరికీ ఫీజు రీయంబర్స్మెంట్ చేస్తానని, అదేవిధంగా డిగ్రీ ఆ పై చదివిన ప్రతి విద్యార్థికి 4016 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసి అడ్డదారిన గద్దెనెక్కిరు. తీరా ఈరోజు విద్యార్థులందరికీ ఫీజు రీయంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 10వ తరగతి, ఇంటర్ పేపర్ లీక్ అయినందుకు విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలి రేవంత్ రెడ్డి ని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అయిజ పట్టణంలో కచ్చితంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని ఇంతవరకు ఊసే లేదని విమర్శించారు. ఫీజు రీయంబర్స్మెంట్, అదే విధంగా నిరుద్యోగ భృతి, అయిజ లో డిగ్రీ కళాశాల, ఎస్సీ హాస్టల్, బీసీ హాస్టల్ తక్షణమే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అన్ని అమలు అయ్యేంతవరకు పోరాడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్, వడ్డేపల్లి మండల అధ్యక్షులు నాగరాజు, రాజశేఖర్, లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్, తూముకుంట అంజి, భీమన్న, ఖుషి, లక్ష్మణాచారి, వర్మ శ్రీకాంత్ నేత్ర రామాంజి జగన్ దినేష్ పవన్ వినయ్ ఆచారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దోమకొండ మండల పరిషత్ సర్వసర సమావేశం



కామారెడ్డి బ్యూరో జులై 28 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల్ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి మేడం అధ్యక్షతన జరిగింది. దోమకొండ తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో మాధురిమా, ఎంపిఓ రవి కుమార్ ఎంఈఓ విజయ్, ఏపీవో రజిని, హౌసింగ్ ఏ ఈ, లహరి, పి ఆర్ ఏ ఈ సంజయ్ ఆర్డబ్ల్యూసీ రజిత , ఐసిడిఎస్ సూపర్వైజర్ సుప్రియ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్ ఇండెంట్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఐ రవితేజ, ఎలక్ట్రిసిటీ ఏ ఈ భాస్కర్, ఇరిగేషన్ ఏఈ రోహిత్ గవిధ శాఖల మండల ఆఫీసర్లు పిఏసిఎస్ చైర్మన్ ముత్తంపేట తిరుపతి గౌడ్, దోమకొండ మండల పరిధిలోని సర్పంచులు లింగుపల్లి సర్పంచ్ పట్నం లక్ష్మీ ముత్యంపేట్ సర్పంచ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్, సీతారాంపల్లి సర్పంచ్ వెన్నెల భానుశ్రీ , సంగమేశ్వర్ సర్పంచ్ లోయపల్లి శ్రీనివాస్ గొట్టిముక్కల సర్పంచ్ నత్తి సంజీవ్, చింతామణి పల్లి సర్పంచ్ సిద్ధిరాములు, సెక్రటరీలు స్నేహ సౌందర్య సంజీవరెడ్డి, యాదగిరి ఆర్ పద్మ కె పద్మ భాను, టెక్నికల్ అసిస్టెంట్లు రాజేశ్వర్, లింగం ఫీల్డ్ అసిస్టెంట్లు మహిళా సంఘాలు ఈ సమావేశంలో ఆయా శాఖ పలు శాఖల అధికారులు ,సమావేశ ముఖ్య ఉద్దేశం సర్పంచులు మండల్ లెవెల్ ఆఫీసర్స్ లో కోఆర్డినేషన్ పలు శాఖలపై రివ్యూ నిర్వహించారు.

## భక్తుల సౌకర్యం కోసం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి



మక్తల్, జులై 28 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పసుపుల గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులకు మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే ,మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పసుపుల దత్తాత్రేయ ఆలయం ఆధ్యాత్మిక విశిష్టతను మరింత పెంపొందించేలా చేపట్టనున్న అభివృద్ధి పనులు భక్తులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి . ఆర్.ఓ.రాజేశ్వరి తహసీల్దార్ సతీష్, అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి,పసుపుల గ్రామ సర్పంచ్ మహేశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి సారించాలని

## ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జులై 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటుహాజరు శాతంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం గద్వాల మండలంలోని చెనుగొనిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల ఆవరణ, తరగతి గదులు,పారిశుద్ధ్య పనులు,మౌలిక సదుపాయాలను అయన పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాలుగో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించారు. అలాగే విద్యార్థులతో మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, ఇతర మౌలిక సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యాబోధన అందించి అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజూ నిర్ణీత సమయానికి నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని, ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందించే యూనిఫాంలు,ఇతర





సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు,మరుగుదొడ్లు,తాగునీటి ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత,చదువుపై ఆసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులతో నిరంతరం సమన్వయం కొనసాగించి విద్యార్థుల హాజరు,విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా వంద శాతం డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన ఎస్ఐఆర్ పనులను పరిశీలించి, బీఎల్ఓలు, సంబంధిత అధికారులతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటైజేషన్, ఇంటింటి సర్వే పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రతి అర్హుడి వివరాలను నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి లోపాలు, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఎల్ఓలు పూర్తి బాధ్యతతో వారి నుంచి సరైన సమాచారాన్ని సేకరించి ఫారాలను పూర్తిగా నింపి వెంటనే డిజిటైజేషన్ కోసం అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సానుకూల సహకారం అందించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా బీఎల్ఓలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,బిఎల్ఓలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతే విజయానికి మూలం

## భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలి

### భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తాడిచెర్ల బ్లాక్--2, పీవీఎన్ఆర్ ప్రాజెక్టులతో భూపాలపల్లి ఏరియాకు మరింత ఉజ్వల భవిష్యత్తు



భూపాలపల్లి జిల్లా : 28 జూలై (విజన్ ఆంధ్ర) రోజున సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే--5 ఇన్‌క్లైన్‌ను మొదటి షిఫ్ట్ ప్రారంభానికి ముందు ఏరియా జనరల్ మేనేజర్ . రాజేశ్వర్ రెడ్డి సందర్శించరు ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన 56వ వార్షిక భద్రతా పక్షోత్సవం--2025లో గ్రూప్--×× గనుల విభాగంలో కేటీకే--5 ఇన్‌క్లైన్ "ఓవరాల్ ఫస్ట్ ప్రైజ్" సాధించడం పట్ల అధికారులను , ఉద్యోగులను, సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు సాధించడం వెనుక ప్రతి ఉద్యోగి చూపిన అప్రమత్తత, భద్రతా నిబంధనల పట్ల అంకితభావం, సమిష్టి కృషి ఉన్నాయని పేర్కొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ, గనుల్లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని ఆయన అన్నారు. ఇదే క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరు, జట్టు స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరిన్ని భద్రతా అవార్డులు సాధించి కేటీకే--5 ఇన్‌క్లైన్‌తో పాటు భూపాలపల్లి ఏరియాకు, సింగరేణి సంస్థకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఉద్యోగులను ప్రోత్సహించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మరియు కార్మిక సంఘాల సహకారంతో తాడిచెర్ల బ్లాక్--2 సింగరేణికి కేటాయించబడడం సంస్థ అభివృద్ధికి ఎంతో కీలకమైన ముందడుగని తెలిపారు. అలాగే పీవీఎన్ఆర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అనుమతులు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. ఈ రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చిన అనంతరం భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరిగి, సంస్థ ఉత్పాదకత మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. భవిష్యత్తులో భూపాలపల్లి ఏరియా మరింత అభివృద్ధి చెంది సింగరేణిలో కీలక ఉత్పత్తి కేంద్రంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని, ప్రమాదరహిత గనుల నిర్వహణే సంస్థ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గని మేనేజర్ మాచర్ల రమేష్, సేఫ్టీ ఆఫీసర్ పి. అభిషేక్, పిట్ ఇంజనీర్ శ్రీకాంత్, వెంటిలేషన్ ఆఫీసర్ రమేష్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్, ఇతర అధికారులు, గుర్తింపు పొందిన మరియు ప్రాతినిధ్య కార్మిక సంఘాల పిట్ కార్యదర్శులు రాజేందర్, గట్టురాజు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ సిబ్బంది, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవలపై ప్రజల్లో సానుకూల స్పందన పెంపొందేలా అధికారులు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప,జులై 28 (విజన్ ఆంధ్ర)భూ సంబంధిత అర్జీలు, ఫిర్యాదులపై బాధ్యతాయుతంగా, త్వరితగతిన స్పందించినప్పుడే రెవెన్యూ సమస్యలకు సమర్థ వంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు సమావేశ మందిరంలో భూ సంబంధిత రెవెన్యూ సమస్యలు, ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయంపెంపొందించడం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనాతో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వం తరపున చేపట్టే ప్రతి పని ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని, సానుకూల అభిప్రాయాన్ని పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, సమస్యలు, అభ్యంతరాలను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తిస్థాయిలో పరిష్కరించి పెండెన్సీని "సున్నా" స్థాయికి తీసుకురావాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పెండింగ్ లోవున్న అన్ని రెవెన్యూ సమస్యలను పరిష్కరించి పట్టాదారు పసుపుస్తకాలను పంపిణీ చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రతి వారం, జిల్లా స్థాయిలో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహిస్తూ అందిన ప్రతి సమస్యకు పరిష్కారాన్ని అందించాలని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న



సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ వర్చువల్ గవర్నెన్స్ విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని, క్షేత్రస్థాయి పర్యటనలకు ముందస్తు ప్రణాళికతో వెళ్లడంతో పాటు అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న బల్క్ ఇష్యూల పరిష్కారం, సెక్షన్ 22-ఏకు సంబంధించిన అన్ని దరఖాస్తులను సకాలంలో పరిష్కరించడం, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం, అలాగే ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పెంపొందించే మూడు కీలక పనితీరు ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, ఎస్డీసి వెంకటపతి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మురళి, శిరీష, చంద్రమోహన్, చిన్నయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ వేణుగోపాల్, అన్ని మండలాల తహశీల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నంగునూరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా లేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 28 జూలై ప్రాథమిక పాఠశాలలో 1వ, 2వ తరగతి విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ పెట్టి రాయడం, చదవడం తప్పనిసరిగానేర్పించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఎస్జిటి ఉపాధ్యాయులను ఆదేశించారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. మధ్యాహ్నభోజనంలోఅన్నం, వంకాయ ఆలుగడ్డ టమాట, సాంబార్లను గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ. 108 మంది విద్యార్థుల హాజరుకుగాను వండిన కూర సరిపోతుందా, సాంబార్ లో సొరకాయ, ములక్కాడ ముక్కలు మొక్కుబడిగా వేశారు కానీ సాంబార్ కు సరిపడేంత వెయ్యలేదని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగాపాటించాలనిచేసినప్రతివంటకంవిద్యార్థులందరికీ సరిపోయే విధంగా రుచికరంగావిద్యార్థులందరికీపెట్టాలని,ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని ప్రిన్సిపల్ హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ తరగతులలో పాల్గొని వారితో మాట్లాడారు. ప్రాథమిక విద్యార్థులకు మొదటి, 2వ తరగతుల స్థాయిలోనే చదవడం, రాయడం ఎట్టి పరిస్థితుల్లో రావాలని, వారిపై ఎక్కువ శ్రద్ధ పెట్టి నేర్పించాలనిఆదేశించారు. 3, 4 వ తరగతి విద్యార్థులకు నేర్పించే ఏ సబ్జెక్ట్ అయినను ఒక యాక్టివిటీస్ బేసిడ్ ద్వారా పిల్లలు ఇష్టంగా నేర్చుకునేలా చెప్పాలని ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తే ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగి ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు మక్కువ చూపుతారని తెలిపారు.

## ఎల్ నీ నో ప్రభావం వల్ల ఆగస్టు చివరి వారం నుండి వర్షాలు పడవచ్చు ఆరుతడి పంటలు వేసుకోవాలని కలెక్టర్ సూచన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 28 జూలై ఎల్ నీనో ప్రభావం వలన ఆగస్టు చివరి వారం నుండి సెప్టెంబర్ అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురవవని, భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ నుండి రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులి వీడియో కాన్ఫరెన్స్ లో పంట మార్పిడిఎల్ నీ నో ప్రభావం, వాతావరణ పరిస్థితులు, వర్షాపాతం, భూ గర్భ జలాల స్థితి మరియు ఆయిల్ ఫామ్ సాగు గూర్చి రాష్ట్రంలోని అన్ని రైతువేదిలలోని రైతులు మరియు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈరైతు నేస్తం 100 ఎపిసోడ్‌లి కార్యక్రమంలో జిల్లాలోని నంగునూరు మండలం నర్మేట రైతువేదిక నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతిలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమం అనంతరం రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎల్ నీ నో ప్రభావం తో వర్షాకాలంలో జూన్, జూలై లో అనుకున్నంత వర్షాలు పడలేదు. ఇప్పుడు చిన్న చితక వర్షాలు పడుతున్నాయి కానీ ఆగస్టు ఆఖరు వారం నుండి సెప్టెంబర్ లో లోటు వర్షపాతం ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు సూచించారు. జిల్లాలో రైతులు సంప్రదాయంగా వరి ఒక్కటే పండిస్తున్నారని తగ్గించి నీరు తక్కువ తీసుకోవే పంటలు వేసుకోవాలి. ఒక ఎకరం వరి పండించే నీటితో 5 ఎకరాల ఆరుతడి పంటలు పండించవచ్చు. మాకు నీరు లభ్యత ఉందని వరి పండించే రైతులు ఈ నెలలోనే రోజురోజుకి భూ గర్భ జలాలుపడిపోతున్నాయని, వరి ఏపుగా పెరిగే ఆగస్టు చివర, సెప్టెంబర్ మాసాలలో ఎక్కువ మొత్తంలో భూ గర్భ జలాలు తగ్గుతాయని, వరి ఎండిపోయే ప్రమాదం ఉందని దయచేసి వరి జోలికి పోకుండా ఆరుతడి పంటల సాగు చేయాలని తెలిపారు. రైతులు ఆదాయం తగ్గకుండా, దానికి అనుగుణయన పంట పండించాలి, కందులు, పప్పు దినుసులు,



రాగులు, సజ్జలు, కొర్రల, మిల్లెట్ వైపు ఎక్కువ దృష్టి సారించాలని, భూమిని కాలిగా ఉంచకుండా ఆముదం సైతం పండించుకోవచ్చని సూచించారు. నర్మేట గ్రామంలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది కాబట్టి పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, ఇందులో అంతర పంటలు వేసుకోవచ్చనీసూచించారు. ఈ క్లిష్టమైన సమయంలో అడపా దడపా కురిసిన వర్షాలకు నీటిని ఒడిసిపట్టడం కోసం వీబీ-జీరామ్ పథకంలో ఫామ్ ఫౌండ్,ఇంకుడుగుంతలు, సామూహికఇంకుడుగుంతలు, రూఫ్ వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్, బోర్ వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ లు గ్రామాల్లో ప్రతి రైతు వేసుకుని నీటిని ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులు అందరూ ఈ విపత్తును ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామాల్లో సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంను పెద్ద ఎత్తున చేపట్టి ప్రతి ఒక్క నీటి చుక్కను ఒడిసి పట్టడానికి మీ వంతు సహాయ, సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏఓ మల్లయ్య, నంగునూరు ఏఎంసి ఛైర్మన్ యాదగిరి, స్థానిక సర్పంచ్ స్వాతి, పిఏసిఎస్ ఛైర్మన్ కోలా రమేష్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు తప్పకుండా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలి

### డాక్టర్ మహమ్మద్ అజ్గర్ అలీ

గద్వాల జూలై 28 (విజన్ ఆంధ్ర)గద్వాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో( పాత బస్టాండ్)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సంధ్య కిరణ్మై ఆదేశానుసారం మంగళవారం ఇన్నిజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ అజ్గర్ అలీ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం14--15 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థినీలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, హెచ్‌పీవీ వైరస్ వల్ల భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 19-07-2011 నుండి 19-07-2012 మధ్య జన్మించిన విద్యార్థినీలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైనదని, బాలికల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన కార్యక్రమమని వివరించారు. అర్హులైన విద్యార్థినీలందరూ ఈ అవకాశాన్ని




సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియలో డాక్టర్ శరణ్య, ఎం సి హెచ్. హెల్త్ సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, ఏఎన్ఎం లు గ్రేస్, అజుభా,ఏఎస్‌హెచ్‌ఏ. కార్యకర్తలు ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియలు పాల్గొన్నారు. అనంతరం వ్యాక్సినేషన్ వేసుకున్న 158 మంది బాలికలను 30 నిమిషాల పాటు పరిశీలించిన అనంతరం ఇంటికి పంపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జహరుద్దీన్, టీచర్ విజయలక్ష్మి,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంకు ప్రముఖ నటి పావలా శ్యామల భౌతికకాయం

### బుధవారం మధ్యాహ్నం సాహెబ్ నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు

ఎల్బీనగర్, జూలై 28 (విజన్ ఆంధ్ర): ప్రముఖ సీనియర్ నటి పావలా శ్యామల (75) గుండెపోటుతో కన్నుమూశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున ఆమె తుదిశ్వాస విడిచారు. నటి కరాటే కల్యాణి, "మా" జనరల్ సెక్రటరీ రఘుబాబు తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రస్తుతం పావలా శ్యామల పార్థివదేహాన్ని వనస్థలిపురంలో సామాజిక కార్యకర్త శంకర్ నిర్వహిస్తున్న రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ (వృద్ధాశ్రమం)కు తరలించారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సినీ ఇండస్ట్రీ ప్రముఖులు, బంధువులు, అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఫౌండేషన్ లోనే ఉంచుతారని నిర్వాహకులు శంకర్ తెలియజేశారు. పావలా శ్యామల అంత్యక్రియల పూర్తి బాధ్యతలను రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోం బాధ్యత నిర్వహిస్తున్నారన్నారు.

## జవహర్ నవోదయ ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### జూలై 31 వరకు జేఎన్‌వీఎస్‌టీ--2027, ఆగస్టు 28 వరకు టీఓఎస్ఎస్ ప్రవేశాలకు అవకాశం

### జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద

పెద్దపల్లి జిల్లా ప్రతినిది జూలై-28(విజన్ ఆంధ్ర)జిల్లాలో విద్యార్థులకు రెండు కీలక విద్యా అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. 2027--28 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జేఎన్‌వీఎస్‌టీ--2027కు, అలాగే 2026--27 విద్యా సంవత్సరానికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టీఓఎస్ఎస్) ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ కోర్సుల ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయం, కరీంనగర్ పరిధిలోని గంగాధర, హుజూరాబాద్, కరీంనగర్, మహదేవ్‌పూర్, మంథని, పెద్దపల్లి, సిరిసిల్ల, సుల్తానాబాద్, వేములవాడ బ్లాకుల్లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జగిత్యాల, మల్యాల, మెట్‌పల్లి బ్లాకుల విద్యార్థులు మాత్రం జవహర్ నవోదయ విద్యాలయం, జగిత్యాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జేఎన్‌వీఎస్‌టీ--2027 పరీక్ష నవంబర్ 28న జరగనుండగా, జూలై 31 వరకు ఎలాంటి రుసుము లేకుండాఅర్హులైన విద్యార్థులు జూలై 31 వరకు ఎలాంటి రుసుము లేకుండా నవోదయ విద్యాలయ సమితి అధికారిక వెబ్‌సైట్ల https://navodaya.gov.in లేదా https://cbseitms.rcil.gov.in/nvs/ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో ఎస్ఎస్‌సీ, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానంఅదే విధంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు జూన్ 29 నుంచి ఆగస్టు 28 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. చదువును కొనసాగించాలని కోరుకునే విద్యార్థులు, ఉద్యోగులు, మధ్యలో చదువు మానేసిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డీఈవో సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు అనంతరం అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత ఏఐ (స్టడీ) సెంటర్‌లో సమర్పించాలని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు సంబంధిత అధికారిక వెబ్‌సైట్లు లేదా జవహర్ నవోదయ విద్యాలయాలు, టీఓఎస్ఎస్ స్టడీ సెంటర్లలో పొందవచ్చని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ రామడుగు రవీందర్‌ను 94404 15099 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

## విత్తనాల కొరత లేకుండా చూడాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, జూలై 28 (విజన్ ఆంధ్ర బ్యూరో): ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగువైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలు తగ్గుతున్నందున నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, హౌసింగ్ శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో మంగళవారం కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వర్షపాతం, సాగు విస్తీర్ణం, ప్రస్తుతం సాగులో ఉన్న పంటల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలుఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున వరికి బదులుగా కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న, ఆముదం, నువ్వులు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం నిర్వహిస్తున్న విత్తన మేళాల్లో అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వర్షపు నీటిని సంరక్షించాలితెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరుబావుల రీచార్జ్ వంటి నీటి సంరక్షణ పనులను అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపీఎంలు, ఎంపీడీఓలు పక్కా ప్రణాళికతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ప్రస్తుతం వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్‌లో భూగర్భ జలాల పెరుగుదలకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అంశంపై రైతులు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రోజువారీ లక్ష్యాలుఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అధికారులు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. మొదటి దశలో మంజూరైన ఇళ్లలో ప్రారంభమైనవి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్నవి, పూర్తయిన ఇళ్ల వివరాలను మండలాల వారీగా సమీక్షించారు.రెండో దశలో మంజూరు చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కొనసాగుతున్న ప్రక్రియను కూడా అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి, ఇతర సదుపాయాలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఇళ్ల నిర్మాణాల పురోగతిని హౌసింగ్ పీడీ, డీఈలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గుడిసెలు, రేకుల షెడ్లలో నివసిస్తున్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.రైతు గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు హాజరుకావాలిజిల్లాలో కొనసాగుతున్న రైతు గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా హాజరై రైతులకు అవసరమైన సూచనలు, అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, సీజనల్ వ్యాధుల నివారణ, భూగర్భ జలాల పరిస్థితి, తెలంగాణ జలసిరి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.టెలీకాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ల్యాండ్‌మార్క్ మహీంద్ర ఆధ్వర్యంలో 'అన్‌లిమిట్ వీకెండ్స్' కార్యక్రమం



హైదరాబాద్, జూలై 28 (విజన్ ఆంధ్ర): ల్యాండ్‌మార్క్ మహీంద్ర తన మహీంద్ర ఎలక్ట్రిక్ ఒరిజిన్ ఈ-ఎస్.యూ.వీ వినియోగదారుల కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా 'అన్‌లిమిట్ వీకెండ్స్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సంస్థకు చెందిన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కమ్యూనిటీకి చెందిన 88 మంది వినియోగదారులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తెల్లాపూర్‌లోని ల్యాండ్‌మార్క్ మహీంద్ర షోరూమ్ నుంచి హైదరాబాద్ పోలో అండ్ రైడింగ్ క్లబ్ వరకు ఈవీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం గుర్రపు స్వారీ, వినియోగదారుల పరస్పర ముచ్చట్లు, నెట్‌వర్కింగ్ సెషన్లు, విందు తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. వాహనాల విక్రయానికే పరిమితం కాకుండా వినియోగదారులకు చిరస్మరణీయ అనుభవాలను అందించడం, ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కమ్యూనిటీలో పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగానే 'అన్‌లిమిట్ వీకెండ్స్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.

## ముడుమాల్ నిలువురాళ్ల ఎకో టూరిజం పార్కు అభివృద్ధి చేస్తాం

### అభివృద్ధి పనులను చేపట్టిన మక్తల్ ఎమ్మెల్యే, మంత్రి వాకిటి శ్రీహరి



మాగనూర్, జులై 28 (విజన్ ఆంధ్ర) చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల ఎకో టూరిజం పార్కు అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ మణికొండ, అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, సర్పంచ్ బాలరాజు, నర్సప్ప, తమ్మప్ప, వెంకటేష్,అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి, తహసీల్దార్,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మాజీ మంత్రి బోసురాజుతో చర్చలు జరిపిన మంత్రి వాకిటి శ్రీహరి

### కొల్పూరు -కుర్తికొండ బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మాణంపై మంతనాలు



మక్తల్, జులై 28 (విజన్ ఆంధ్ర) తెలంగాణ--కర్ణాటక సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన కొల్పూరు--కుర్తికొండ బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మాణంపై మంగళవారం కర్ణాటక మంత్రి బో సురాజును మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పశు సంవర్ధక క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మాణం పూర్తయితే రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు సాగు, తాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. తాగునీరు సాగునీటి కోసం రెండు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో కర్ణాటక తెలంగాణ రాష్ట్ర నాయకులు రైతుల మనోభావాలను గుర్తించుకొని వారికి సాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు.ఈ ప్రాజెక్టును పరస్పర సహకారంతో వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ మంతనాలలో కర్ణాటక మాజీ మంత్రి తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరితో మాట్లాడుతూ మీ సమస్యను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.అంతేకాకుండా ఈ సమస్యపై రైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆ రైతుల సమస్యలకు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునేందుకు మీ తెలంగాణ ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ్, విజయ్ గౌడ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు సింగరేణి సేవా సమితి చేయూత

### ఉచిత వృత్తి శిక్షణా కోర్సులు ప్రారంభించిన జీఎం జి.వి. కిరణ్ కుమార్



కొత్తగూడెం బ్యూరో, జూలై 29(విజన్ ఆంధ్ర)మహిళలు వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & సీఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ అన్నారు. సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలలపాటు నిర్వహించే ఉచిత వృత్తి శిక్షణా కార్యక్రమాలను మంగళవారం ఆయన ప్రారంభించారు.బాబుక్యాంప్, పోస్ట్ ఆఫీస్ ప్రాంత మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంసీ క్వార్టర్స్, సుజాత్‌నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, ఎన్‌కే నగర్ మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణా తరగతులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల మహిళలు, పరిసర ప్రాంతాల మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి ఉపాధి అవకాశాలు పొందాలనే లక్ష్యంతో సేవా సమితి ఈ వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తోందని తెలిపారు. శిక్షణకు ఎంపికైన మహిళలు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు.మూడు నెలలపాటు జరిగే ఈ ఉచిత శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ, హైదరాబాద్ నుంచి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని తమతో పాటు మరికొందరికి కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మహిళలు తయారు చేసే ఉత్పత్తులను హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహకారం అందిస్తుందని జి.వి. కిరణ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా 2024--25 సంవత్సరంలో వృత్తి శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.కార్యక్రమంలో డీజీఎంలు కేసా నారాయణరావు, బి. శివకేశవరావు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ కె. శివకుమార్, వెల్ఫేర్ పీఏ కె. వరప్రసాదరావు, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ మాధవీ స్వర్ణలత, సేవా కో-ఆర్డినేటర్లు మునీలా, పుష్ప, రమాదేవి, అరుణ, పద్మావతి, దీప, శిక్షకులు, సేవా సమితి సభ్యులు, శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

## ప్రేరణ అవార్డుకు ప్రతి పాఠశాల నుండి ఐదునామినేషన్లువేయాలి

### నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజు



నారాయణపేట, జూలై 28 (విజన్ ఆంధ్ర) ప్రేరణ అవార్డు కోసం ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లు తప్పకుండా నమోదు చేయాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు అన్నారు. మంగళవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి హెచ్ఎంల శిక్షణ కార్యక్రమంలో ఇన్స్పైర్ అవార్డులు 2026-2027విద్యా సంవత్సరానికి ఆన్లైన్లో నామినేషన్ పై జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని పాఠశాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి సేవ్ చేయవలెను దరఖాస్తు జిల్లా అథారిటీ వెళుతుందని ప్రతి పాఠశాల యూజర్ ఐడి పాస్వర్డ్ తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు.6 వ తరగతి నుండి12వ తరగతి వరకు విద్యార్థులు నామినేషన్ దరఖాస్తు చేసుకోవచ్చు వెబ్సైట్లో పాఠశాల పేరు నమోదు కాకుంటే న్యూ రిజిస్ట్రేషన్ చేసుకున్న వలెను జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి పాఠశాల నుండి ఆన్లైన్లో ఐదు ప్రాజెక్టు నమోదు చేయాలన్నారు. వెబ్సైట్లో నమోదు చేయడానికి చివరి తేదీ 15 సెప్టెంబర్ 2026 అన్ని యాజమాన్యాల యుపిఎస్ , ఉన్నత పాఠశాలలు విద్యార్థులు పాల్గొనవచ్చు ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లను తప్పకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలని చేయాలన్నారు. విద్యార్థుల బ్యాంక్ ఖాతా ఆధార్ కార్డు నమోదు విద్యార్థులు ప్రదర్శించాలనుకున్న ప్రాజెక్టును క్లుప్తంగా నమోదు చేయాలి ఈ అవార్డు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఉంటాయని ఎన్నికైన అవార్డుకు ప్రతి విద్యార్థి ఖాతాకు పదివేల రూపాయలు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ సెల్ నెంబర్ 9440167947 సంప్రదించాలన్నారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ మాట్లాడుతూ జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో ప్రాజెక్టులు నమోదు చేసి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు భారతి డిఆర్పిలు ఆంజనేయులు కృష్ణారెడ్డి భాగ్యలక్ష్మి సురేష్ మండల తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రత్యామ్నాయ సాగుతో రైతు సక్సెస్


### 30 గుంటల్లో ఆరు రకాల కూరగాయల సాగు.. మారుపాక రైతు చెరుకు తిరుపతిని అభినందించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 28 (విజన్ ఆంధ్ర బ్యూరో):ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉండటం, భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే కూరగాయల పంటలను ఎంచుకుని ఆదాయం పొందుతున్న వేములవాడ అర్బన్ మండలం మారుపాకకు చెందిన రైతు చెరుకు తిరుపతి ప్రయత్నాన్ని కలెక్టర్ అభినందించారు.రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మారుపాక గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు చెరుకు తిరుపతి తన పొలంలో వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్న విషయం తెలిసింది. దీంతో నేరుగా ఆయన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పంటలను పరిశీలించారు.30 గుంటల్లో ఆరు రకాల కూరగాయలుచెరుకు తిరుపతికి మొత్తం ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని మొత్తం భూమిని బీడుగా ఉంచకుండా వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని నిర్ణయించుకున్నారు.ప్రస్తుతం 30 గుంటల విస్తీర్ణంలో బీరకాయ, కాకరకాయ, బెండకాయ, గోరుచిక్కుడు, సొరకాయ, మెంతికూర సాగు చేస్తున్నారు. ఇందులో బీరకాయ పంట చేతికి వచ్చింది. మిగిలిన భూమిలోనూ పరిస్థితులకు అనుగుణంగా వివిధ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.రైతు విధానాన్ని అభినందించిన కలెక్టర్పంటల సాగు విధానం, విస్తీర్ణం, సాగులో తీసుకుంటున్న జాగ్రత్తలు, నీటి వినియోగం తదితర వివరాలను కలెక్టర్ రైతు తిరుపతిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సంప్రదాయ పంటలకు బదులుగా కూరగాయల సాగును ఎంచుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గించే పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. కూరగాయల వంటి వివిధ రకాలు సాగు చేయడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే పరిస్థితి తగ్గడంతో పాటు ఆదాయ అవకాశాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు.సేంద్రియ సాగుతో మరింత ఆదాయంరైతులు సేంద్రియ ఎరువులను వినియోగిస్తూ కూరగాయలు, ఆకుకూర పంటలను సాగు చేస్తే మరింత ఆదాయం పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా వాతావరణ మార్పులు, సాగునీటి సమస్యలను కొంతవరకు అధిగమించవచ్చని తెలిపారు.పరిశీలనలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ వేములవాడ డివిజన్ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పోలీసింగ్‌పై ఎస్పీ రోహిత్ రాజు సమీక్ష

### సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు అధికారులకు కీలక ఆదేశాలు



కొత్తగూడెం బ్యూరో, జూలై 29(విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖలో డిజిటల్ పోలీసింగ్ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, సైబర్ నేరాల నియంత్రణలో వేగం పెంచడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య, సీఈఐఆర్ పోర్టల్, నాట్‌గ్రిడ్ వంటి కీలక డిజిటల్ వ్యవస్థలను నిర్వహిస్తున్న సిబ్బందితో విడివిడిగా సమావేశమైన ఎస్పీ, ఆయా విభాగాల పనితీరు, పెండింగ్ అంశాలు, సాంకేతిక సమస్యలు, డేటా నమోదు, సేవల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, ఇతర సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్ల గుర్తింపు, బ్లాక్ చేయడం, రికవరీ ప్రక్రియను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నాట్‌గ్రిడ్, గాండీవ వంటి సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ సమాచార విశ్లేషణ ద్వారా నేరాల నియంత్రణ, దర్యాప్తులో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. సైబర్ నేరాలపై వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందన ఉండాలని, బాధితుల డబ్బు రికవరీకి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అలాగే జీఆర్ఎం, ఎంఆర్ఎం, సమన్వయ, సహయోగ్ పోర్టళ్లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజల్లో డిజిటల్ అరెస్టులు, సైబర్ మోసాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.అవసరమైన కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్-111 అమలు చేయాలని, అధికారులు, సిబ్బంది నిరంతరం సాంకేతిక శిక్షణ పొందుతూ సైబర్ నేరాల నియంత్రణలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. డేటా భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ అధికారిక సమాచారాన్ని గోప్యంగా భద్రపరచాలని, సైబర్ భద్రత నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కొత్తగూడెం డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ ఆదినారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఐటీ కోర్ ఎస్సై గణేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భీమ్ రెడ్డి నగర్‌లో జోరుగా ఎస్ఐఆర్ ప్రక్రియ

### హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన మాజీ మేయర్,కాంగ్రెస్ నాయకులు.

### నిర్ణీత గడువులోపు ప్రతి ఓటరు ఫారాలు పూర్తి చేయాలని విజ్ఞప్తి

బోడుప్పల్, జూలై 28 (విజన్ ఆంధ్ర): మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, చెంగిచర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి తదితరులు భీమ్ రెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేసి, ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఓటరు నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు రాజేష్, అనిత, సునీల, బాబు, నరేందర్, బీఎల్ఏలు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జల సిరి కార్యక్రమంపై

## అవగాహన కల్పించిన సర్పంచ్ శ్రీనివాస్



నారాయణపేట , జూలై 28 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట్ జిల్లా దామర్‌గిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొనీ గ్రామస్థులకు జలసిరిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా వి బి జి రాంజీ పథకం కింద గ్రామంలో ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, బోర్ రీఛార్జ్ గుంతల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచడం ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి గ్రామస్థ డు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకుని నీటి సంరక్షణలోభాగస్వాములు కావాలని సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజప్ప, వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, అంజప్ప, శివకుమార్, పంచాయతీ కార్యదర్శి బిందు రాణి, నాయకులు ఆచరప్ప, ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గిరిజనుల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు..

### ఉమ్మడి అదిలాబాద్ ఎనిమల్స్ దండే విఠల్



పెంచికల్ పేట జూలై 28(విజన్ ఆంధ్ర) పెంచికలపేట మండలం పోతేపల్లి గ్రామ శివారులో గత కొన్ని సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతులను అటవీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో లిఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సంఘటనా స్థలానికి ట్రాక్టర్ పై చేరుకుని రైతులతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అటవీ, రెవెన్యూ అధికారులతో ప్రత్యక్షంగా చర్చలు జరిపిన ఎమ్మెల్సీ దండే విఠల్ తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టరాదని అధికారులను హెచ్చరించారు. గిరిజనుల జీవనాధారమైన పోడు భూముల విషయంలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, రైతులను బెదిరించడం, వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడం తగదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కులను కాపాడటం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత. గిరిజనుల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు. వారి సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఏ స్థాయిలోనైనా పోరాటం చేస్తాం. పోడు రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం" అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ జోక్యంతో అధికారులు సానుకూలంగా స్పందించి, గిరిజన రైతులు తమ పోడు భూముల్లో వ్యవసాయం కొనసాగించేలా చర్యలు తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను స్వయంగా పరిశీలించి అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపిన ఎమ్మెల్సీ దండే విఠల్ గిరిజన రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గిరిజన రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట, జూలై 28 (విజన్ ఆంధ్ర) రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని 'రైతు నేస్తం' కార్యక్రమం చేర వేస్తోందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. మంగళ వారం నారాయణ పేట మండలంలోని జాజాపూర్ రైతు వేదికలో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూశాస్త్రీయ వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం అని, రైతులకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించడం, వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్‌ను పూర్తి చేసుకుందన్నారు. రైతులకు సరైన సమయంలో సరైన సాంకేతిక సలహాలు అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని ఆమె తెలిపారు. రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు సాగు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి పంటల సాగు, తెగుళ్ల నివారణ, వాతావరణ మార్పులు, నీటి యాజమాన్యం, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక రంగం, మత్స్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వంటి అనేక అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారని ఆమె చెప్పారు. అనంతరం జిల్లాలో ముగ్గురు ఆదర్శ రైతులు, ఇద్దరు వ్యవసాయ విస్తీర్ణ అధికారులను మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్ తో కలిసి కలెక్టర్ సన్మానించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్ వ్యవసాయ శాఖ ఎవో, కాంగ్రెస్ నాయకులు సదాశివరెడ్డి కోట్ల రవీందర్ రెడ్డి లతోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులపై ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమే



సూర్యాపేట జూలై 28:(విజన్ ఆంధ్ర)రైస్ మిల్లులపై వస్తున్న ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న వజ్ర రైస్ మిల్లులో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వ బియ్యం సరఫరా కార్యక్రమంలో ఆ మిల్లు క్రమం తప్పకుండా సేవలందిస్తోందని తెలిపారు. వట్టే జానయ్య యాదవ్‌పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, రాజకీయంగా ఆయనను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో గోదాముల కొరత కారణంగా మిల్లర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లారీలను రోజుల తరబడి నిలిపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెప్పారు. అలాంటి సమస్యలకు మిల్లు యాజమాన్యాన్ని బాధ్యులను చేయడం సరికాదన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి ప్రారంభంలో మంచి ధర లభించినప్పటికీ, అనంతరం ధర తగ్గడంతో రైతులు నష్టపోయారని ఆరోపించారు. రైతులు, మిల్లర్ల సమస్యలను పరిష్కరించడం పై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం, వారిపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, వాటిని ఏయే మిల్లులకు కేటాయించిందనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు వెలుగులోకి రాకముందే రైస్ మిల్లులు, వాటి నిర్వాహకులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. ప్రభుత్వం పారదర్శకంగా విచారణ నిర్వహించి నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని, రాజకీయ కక్షసాధింపులకు పాల్పడకుండా రైతులు, మిల్లర్ల ప్రయోజనాలను కాపాడే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, యువజన విభాగ అధ్యక్షులు కోల కరుణాకర్, నాయకులు నెలచర్ల మధు ప్రజాపతి, సత్తు నాగయ్య, కాంటేకార్ రఘు మోహన్, లింగాల సైదులు, ఛాంప్లా, దీపమాల , రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'రైతు నేస్తం' 100వ వారానికి శ్రీకారం

**-శాస్త్రీయ సాగుతో అధిక దిగుబడులు సాధించాలి**

**-ఉత్తమ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు సన్మానం**

**-ప్రభుత్వ వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిది జూలై-28(విజన్ ఆంధ్ర)రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణపై నిరంతర అవగాహన కల్పిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం విజయవంతంగా 99 వారాలు పూర్తి చేసుకుని 100వ వారంలోకి అడుగుపెట్టడం సంతోషకరమని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రైతు నేస్తం ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి వారం వ్యవసాయ నిపుణులు అందిస్తున్న సూచనలు వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులకు దోహదపడుతున్నాయని తెలిపారు. రైతులు శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించి అధిక దిగుబడులు సాధించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు గోపీ, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులను కలెక్టర్ జ్ఞాపికలు అందించి సన్మానించారు. బహుళ పంటల సాగులో ప్రతిభ కనబరిచిన పాలకుర్తి గ్రామానికి చెందిన మాదాసు భూమయ్య, ఆయిల్‌పామ్ సాగులో ఉత్తమ రైతుగా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన జునేని శ్యాంసుందర్ రావు, ఆయిల్‌పామ్‌తో పాటు కాజురినా అంతర పంటల సాగులో ఆదర్శ రైతుగా కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన గుర్రాల రాజయ్యను సత్కరించారు. అలాగే శ్రీరాంపూర్ ఏఈఓ ఎం. ఈశ్వర్ రెడ్డి, మంథని ఏఈఓ ప్రత్యూషలను ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారులుగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ రాఘవపూర్‌లో నూతనంగా నిర్మించనున్న జిల్లా కోర్టు భవన స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, అదనపు సంచాలకులు శ్రీనాథ్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఇంటికిఇంకుడుగుంతప్రతి పొలానికి పంటకుంటనిర్మించాలి

## ఉట్కూర్ ఎంపీడీవో పావని



ఊట్కూర్, జూలై 28 ( విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడవే ప్రధాన లక్ష్యమని ఊట్కూర్ఎంపీడీవోపావని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత, ప్రతి పొలంలో పంట కుంట నిర్మించుకొని నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం ఊట్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎం. రేణుక భరత్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఎంపీడీవో పావని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగి భవిష్యత్ తరాలకు తాగునీరు, సాగునీటి సమస్యలు తగ్గుతాయని అన్నారు. జలసిరి కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని, ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో పాటు రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఊట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ, సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తారని అన్నారు. ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు విధిగా ఫారం ఫండ్స్ నిర్మించుకోవాలనిసూచించారు. ఊట్కూర్ సర్పంచ్ ఎం. రేణుక భరత్, మల్లేపల్లి సర్పంచ్ కతలప్ప, పెద్ద జట్రం సర్పంచ్ వాకిటి వెంకటేష్, బిజ్వార్ సర్పంచ్ అంజయ్య, చిన్న పొర్ల సర్పంచ్ గాండ్ల నికిత, అమీన్పూర్ సర్పంచ్ నాగేష్, తోపాటు పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి జల సంరక్షణ అత్యంత కీలకమని, గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, ప్రతి రైతు పొలంలో ఊట కుంటల నిర్మాణానికి గ్రామపంచాయతీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. ప్రజలందరూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని జలసిరి లక్ష్యాలను విజయవంతం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఎం పివో బాలాజీ ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి

## రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్






గద్వాల జూలై 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)వాతావరణ శాఖ అంచనాలు,నీటి లభ్యత,వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గద్వాల మండలంలోని చెనుగొనిపల్లి రైతు వేదికలో పాల్గొని,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరించాలని సూచించారు. రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తల సూచనల మేరకు స్వల్పకాలిక, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ మొత్తం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. వర్షాలు కురుస్తున్నాయని భావించి నీటిని పూర్తిగా సాగుకు విడుదల చేస్తే, తరువాతి దశలో వర్షాలు తగ్గిన పరిస్థితిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని,ఇప్పటికే జిల్లాలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. గత అనుభవాల కంటే భిన్నమైన పరిస్థితులు నెలకొన్నందున రైతులు ఆలోచించి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా వినియోగిస్తున్నామని,సాగునీటి విడుదలపై కూడా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత,వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. అనంతరం ఆయిల్ పామ్‌తో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదర్శంగా నిలిచి ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రగతిశీల రైతులను,రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ హరికృష్ణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీరణ అధికారులు, చెనుగొనిపల్లి సర్పంచ్ పద్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో ఎక్కువ లాభం

## ప్రత్యామ్నాయ పంటలే రైతులకు శ్రీరామరక్ష స్థానిక రైతుల తోటల్లో సొరకాయ, బీర, కీర దోస సాగు పరిశీలన

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ప్రతినిధి, జూలై 28:(విజన్ ఆంధ్ర)వర్షాభావ పరిస్థితులు మరియు ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాగునీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, కాబట్టి రైతులు సాంప్రదాయ వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. నడిగూడెంలో నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఆయన గ్రామానికి చెందిన రైతులు దున్న రవి, రమణ తమ పొలాల్లో సాగు చేసిన సొరకాయ, బీరకాయ, కీర దోసకాయ తోటలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధిస్తున్న రైతు నైపుణ్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ?వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువ? ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఒక ఎకరం వరి సాగుకు ఏకంగా 45 నుంచి 55 లక్షల లీటర్ల నీరు అవసరమవుతుందని, అదే పత్తికి 25 లక్షల లీటర్లు, ఇతర ఆరుతడి పంటలకు ఇంకా తక్కువ నీరు సరిపోతుందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగర్ కాలువల ద్వారా సాగునీరు రావడం కష్టమని, ఉన్న అరకొర నీటితో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడమే శ్రేయస్కరమని స్పష్టం చేశారు. ?కూరగాయలు, ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం?రైతులకు నిలకడైన ఆదాయం అందించేందుకు కూరగాయల సాగు, ఆయిల్ పామ్ తోటలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి తహసిల్దార్ మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏడిఏ జ్ఞానేశ్వరి, ప్రశాంతి, ఎంఏవో మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

# యువతకు విస్తృత ఉపాధి అవకాశాలే లక్ష్యం

**-ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు**

**-పోలీసు నియామకాలు, పరిశ్రమలు, విదేశీ ఉపాధిపై ప్రత్యేక దృష్టి**

**-కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి జిల్లాలో యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ)లో నిర్వహించిన ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సుమారు 7,300 పోలీసు ఉద్యోగాల భర్తీలో పెద్దపల్లి జిల్లా యువత అధిక సంఖ్యలో ఎంపికయ్యేలా ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, నాణ్యమైన అధ్యాపకులు, శిక్షణా సామగ్రితో పాటు వసతి, భోజన సౌకర్యాలు కల్పించే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కోర్సులు రూపొందించి యువతకు శిక్షణ అందించాలని, ఫాక్స్‌కాన్ వంటి సంస్థల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. గ్రామీణ యువతకు ఉపాధి, శిక్షణా కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామంలోని అర్హులైన యువతను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న అవకాశాలను తెలియజేయాలని చెప్పారు. జిల్లాలోని నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు టామ్‌కామ్ ద్వారా జపాన్, జర్మనీ వంటి దేశాల్లోని ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించాలని, విదేశీ ఉపాధికి అవసరమైన భాషా శిక్షణను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎన్ఏసీ అకాడమీ అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కోర్సులపై విస్తృత ప్రచారం నిర్వహించి యువతను ఆ కోర్సుల్లో చేరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ బి. ప్రకాష్ సీపీఓ జి. రవీందర్, జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, టాస్క్ మేనేజర్ కౌసల్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ రాజర్షి షా చొరవ: ఇద్దరు చిన్నారులకు మళ్లీ విద్యాభాగ్యం

ఆదిలాబాద్, జూలై 28(విజన్ ఆంధ్ర): జిల్లాలో బడి బయట ఒక్క చిన్నారి కూడా ఉండకూడదనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలో నిర్వహించిన పర్యటన సందర్భంగా బడి బయట ఉన్న ఇద్దరు చిన్నారులను స్వయంగా గుర్తించిన కలెక్టర్, తక్షణమే స్పందించి వారిని పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకున్నారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని సాయినగర్‌కు చెందిన కమరే మల్లేష్ పవార్‌కు నలుగురు సంతానం కాగా, వారిలో ఇద్దరు మాత్రమే పాఠశాలకు వెళ్తున్నారు. మిగిలిన ఇద్దరు చిన్నారులు తండ్రితో కలిసి వృత్తి పనుల్లో నిమగ్నమై ఉన్న విషయాన్ని పర్యటనలో కలెక్టర్ గమనించారు. వెంటనే స్పందించిన ఆయన, జిల్లా సంక్షేమ అధికారి మిల్కాను రప్పించి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ అధికారులు బాధిత కుటుంబాన్ని కలిసి తల్లిదండ్రులకు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారుల్లో సునీతను ఇంద్రవెల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 6వ తరగతిలో, సునీల్‌ను ఇంద్రవెల్లి ఎంపీపీఎస్‌లో 5వ తరగతిలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి విద్యాహక్కు ఉందనే విషయాన్ని గుర్తుచేస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా బడులకు పంపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా బడి బయట పిల్లలు కానీ, బాల కార్మికులు కానీ కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం
## టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు, జూలై 28 (విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి చేయడంలో దూసుకుపోతుందని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్య నారాయణరెడ్డి పేర్కొన్నారు మంగళవారంబద్వేలు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండో రోజు, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు అగ్రహారం మరియు 35వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం--2, ఎన్‌టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, సూచనలు తెలుసుకుని మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు గ్రామాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో గ్రామాలకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు సి యు బి ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓటును కాపాడుకోవాలి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి

### అంబేద్కర్ నగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మాజీ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్
### అర్హులందరూ నిర్ణీత గడువులోపు ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలని పిలుపు




బోడుప్పల్,జూలై 28 (విజన్ ఆంధ్ర): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని, దానిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 10వ డివిజన్ అంబేద్కర్ నగర్ కమిటీ హాల్‌లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను మంగళవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్ నిర్వహణ, ఓటర్ల నమోదు ప్రక్రియపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, జాబితాలోని తప్పులను త్వరితగతిన సవరించేలా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సవరణ కేంద్రానికి వచ్చిన స్థానిక ప్రజలు, యువతకు ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, ఎస్ఐఆర్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ గజ్జల కాంతం, డివిజన్ ఇంచార్జ్ బాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, మాజీ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ నగర్ కమిటీ ప్రతినిధులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్డా కార్మికులకు స్థలం కేటాయించాలి
### హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో మేయర్ కు వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 28,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల పట్టణంలోని అడ్డా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్ ) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మధుకర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు ప్రతిరోజూ ఓవర్ బ్రిడ్జి, ముఖరం చౌరస్తా వద్ద రోడ్లపై నిలబడి పనుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రత్యేక అడ్డా స్థలం లేకపోవడంతో కార్మికులు ఎండ, వర్షం, ట్రాఫిక్ రద్దీ మధ్య తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పాలక వర్గం వెంటనే అడ్డా కార్మికుల కోసం శాశ్వత ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని, ఆ స్థలంలో వర్షం, ఎండ నుంచి రక్షణ కల్పించే షెడ్లు నిర్మించాలని, తాగునీరు, మహిళలు--పురుషుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు, కూర్చునేందుకు బెంచీలు వంటి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ, హెచ్ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు షఫీ,హెచ్ఎంఎస్ నాయకులు ఎండి హుస్సేన్, అగ్గు మహేష్, పల్లపు శ్రీనివాస్, పెద్దపల్లి సూరయ్య,కొండు రాజు,గుండ్ల లక్ష్మణ్, దున్నపోతుల రమేష్, రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

## వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలి
### జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 28, (విజన్ ఆంధ్ర)ఎల్ నినో ప్రభావ నేపథ్యంలో లోటు వర్షపాతం నమోదు అవుతున్నందున రైతులు వారికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు మంగళవారం జిల్లాలోని సిర్పూర్- టి మండల కేంద్రంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వారికి బదులుగా కూరగాయలు, పప్పుధాన్యాల పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక చెరువులు, ప్రాజెక్టులలో నీరు రాలేదని, చెరువులు, ప్రాజెక్టుల క్రింద వరిసాగు చేసే రైతులు నష్టాల బారిన పడకూడదని, వరికి బదులుగా ఆరుతడి పంటలైన కూరగాయలు, పప్పుధాన్యాల పంటలు సాగు చేసుకోవాలని, అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద కూరగాయలు, పప్పుధాన్యాల పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంచాయితీ పాలకవర్గం, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసే రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు సహజసిద్ధమైన వాయువుతో పాటు సమతుల్య వాతావరణాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఎ.డి. మనోహర్, తహసిల్దార్ రహీముద్దీన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచ్ ఓడేటి లావణ్య, పంచాయితీ పాలకవర్గం, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఏఐ సాఫ్ట్‌వేర్ సప్లై చైన్ ప్రమాదాలపై అవగాహన



హైదరాబాద్, జూలై 28 (విజన్ ఆంధ్ర) : ఏఐ ద్వారా నమ్మకమైన సాఫ్ట్‌వేర్‌లా కనిపించే హానికర ప్యాకేజీలను ఉపయోగించి హ్యాకర్లు నేరుగా డెవలపర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని సోనాటైప్ టెక్నాలజీ సీనియర్ డైరెక్టర్, ఇండియా కంట్రీ హెడ్ అభిషేక్ చౌహాన్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫారెస్టర్ వైస్ ప్రెసిడెంట్, ప్రిన్సిపల్ అనలిస్ట్ అశుతోష్ శర్మ తోకలసి ఆయన మాట్లాడుతూ ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ సప్లై చైన్ భద్రతా ప్రమాదాలపై సోనాటైప్, ఫారెస్టర్ సంయుక్తంగా నిర్వహించిన గురు ఫోరమ్‌లో నిపుణులు చర్చించారని పేర్కొన్నారు. ఈ పరిశోధనలో లక్ష్యంగా చేసుకునే హానికర సాఫ్ట్‌వేర్ ప్యాకేజీల దాడులు గణనీయంగా పెరిగాయని, భారతీయ సంస్థలు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రారంభ దశ నుంచే భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఏఐ వినియోగాన్ని తగ్గించడం కాకుండా సాఫ్ట్‌వేర్ సప్లై చైన్ భద్రతను బలోపేతం చేయడం అవసరమన్నారు. ఏఐతో పాటు భద్రతా విధానాలు కూడా మారాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## 'రైతునేస్తం'కు శతకం శాస్త్రీయ వ్యవసాయానికి మరింత బలం

### 100వ ఎపిసోడ్‌ను రైతులతో కలిసి వీక్షించిన జిల్లా కలెక్టర్ అంకిత్
### ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ వ్యూహాలపై నిపుణుల సూచనలు
### అత్యధికసార్లు కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు, ఏఈవోలకు జిల్లా స్థాయిలో సత్కారం



కొత్తగూడెం బ్యూరో, జూలై 29(విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'రైతునేస్తం' కార్యక్రమం మంగళవారం విజయవంతంగా 100వ ఎపిసోడ్‌ను పూర్తి చేసుకుంది. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన పొందుతోంది. 100వ ఎపిసోడ్ సందర్భంగా రాష్ట్రంలోని 2,601 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించగా, సుమారు మూడు లక్షల మంది రైతులు వర్చువల్‌గా పాల్గొని వ్యవసాయ నిపుణుల సూచనలు, సలహాలను తెలుసుకున్నారు. 100వ ఎపిసోడ్‌లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్, ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి వినియోగంలో పొదుపు, చీడపీడల సమగ్ర యాజమాన్యం, పోషక నిర్వహణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ములకలపల్లి మండలం పూసగూడెం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ అంకిత్ రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం రైతులతో మాట్లాడిన ఆయన, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పాటు శాస్త్రీయ వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అందిస్తున్న సలహాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తే పంట నష్టాలను తగ్గించడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్న 'రైతునేస్తం' కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడంలో సమర్థవంతమైన వేదికగా నిలిచిందని కలెక్టర్ తెలిపారు. పంటల సాగులో ఎదురయ్యే సమస్యలు, సందేహాలకు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తల నుంచి సమాధానాలు పొందే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా రైతులకు లభిస్తోందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలు, మార్కెట్ ధోరణులు, పంటల నిర్వహణకు సంబంధించిన తాజా సమాచారాన్ని రైతులకు చేరవేయడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ప్రభుత్వ సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. రైతు వేదికలను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా, వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలుగా వినియోగించుకోవాలని కోరారు. 'రైతునేస్తం' కార్యక్రమం 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని అత్యధికసార్లు వీక్షించిన ముగ్గురు రైతులతో పాటు, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో చురుకైన పాత్ర పోషించిన ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈవోలు) జిల్లా కలెక్టర్ అంకిత్ జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. శాస్త్రీయ వ్యవసాయాన్ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో వారి సేవలను కొనియాడారు. రైతులు ఈ కార్యక్రమాన్ని నిరంతరం సద్వినియోగం చేసుకుంటూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అర్జితసెలవులుఉత్తర్వులు ఇవ్వాలనిడీఈవో కువినతి



నారాయణపేట, జులై 28 (విజన్ ఆంధ్ర) వేసవి సెలవుల్లో జనగణనలో పాల్గొన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉన్నత పాఠశాలలో వేసవి సెలవులలో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుండి వచ్చిన ఉత్తర్వులు ఆధారంగా వారి అర్జిత సెలవులను నమోదు చేయుటకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి అనుబంధ ఉత్తర్వులు ఇవ్వాలని మంగళవారం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందరాజులు కు వినతి పత్రం సమర్పించారు. దామార్ గిద్ద మండలం లోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ సబ్జెక్టు ఉపాధ్యాయులు సబ్జెక్టు కు కోస్గి వెళ్లడం జరుగుతుందని వారి ని నారాయణ పేట మండలం లోని కొల్లం పల్లి కాంప్లెక్స్ కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు ఎం రఘువీర్ పి ఆర్టియు సభ్యులు సలాం శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే చర్యలు చేపట్టండి
### .జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 28,(విజన్ ఆంధ్ర)జిల్లాలో ఎల్ నినో ప్రభావం కారణంగా లోటు వర్షపాతం ఉందని, భూగర్భ జలానికి మట్టాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం వంజరి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి హాజరై సెర్ప్ ఎ పి ఎం లు, సి సి లు, వి ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ నీటి మట్టాన్ని పెంపొందించేందుకు సామాజిక ఇంకుడు గుంతలు, ఫారం పాండ్, నీటి కుంటలు, పంట కుంటలు, ఊట కుంటల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన జలసిరి క్రింద వి బి జి రామ్ జి పథకం ద్వారా భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే విధంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకించాలని, ఆ దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వామ్యులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కరువు పరిస్థితులను ఎదుర్కోవాలంటే భూమి నీటిమట్టాన్ని పెంచడమే మార్గమని, వి బి జి రామ్ జి పథకం ద్వారా అర్హులైన కూలీలకు 125 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 15వ తేదీలోగా అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, కుట్టు మిషన్ల సంఖ్య పెంచాలని, ఏకరూప దుస్తులు కుట్టే పనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. ప్రతి వి. ఓ. క్రింద 15 స్వయం సహాయక సంఘాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నూతన సంఘాలు ఏర్పాటుచేసి సంఘాలలో నమోదు కాని వారిని గుర్తించి సభ్యులుగా చేర్పించాలని తెలిపారు. అంతకుముందు రైతు వేదిక ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డి.పి.ఎం.లు, ఎ.పి.ఎం.లు, సి.సి.లు, వి.ఓ.ఎ.లు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతే వ్యాధి నివారణకు మూలం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వైద్యులు నరేందర్ రాథోడ్
### కాలేయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 28,(విజన్ ఆంధ్ర)ప్రపంచ హెపటైటిస్ బి కాలేయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అవగాహన ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రములు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు సంరక్షణ, జిల్లాలోని బ్లడ్ బ్యాంకులు, ప్రైవేటు ఆసుపత్రులు అన్నింటిలో కాలేయ సంబంధించిన వ్యాధుల పైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇది కాలేయం కు సంబంధించిన వైరస్ ఏ బి సి డి ఈ ద్వారా వస్తుందని, ముఖ్యంగా కలుషిత రక్తం, సూదులు, సిరంజీలు, తల్లి బిడ్డ నుండి, మరియు స్వచ్ఛమైన నీరు, ఆహారము తీసుకొని పరిస్థితుల్లో ఈ వ్యాధి వస్తుందన్నారు. ఇది ఒక మౌనవ్యాధి అని, లక్షణాలు లేకపోయినా కాలేయానికి నష్టం చేస్తుందని, దీనివల్ల కాలేయ సంబంధించిన వ్యాధులు రావడం వల్ల మనిషి జీర్ణశక్తి సమస్యలు రావడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. ముఖ్యంగా మత్తు పదార్థాలు, మద్యపానం సేవించడం జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. వ్యాధి సోకిన మందులు వాడడం,ఆరోగ్యం పై అవగాహన కలిగించడం ద్వారా మనము ఈ కాలేయానికి సంబంధించిన వ్యాధుల నుండి దూరం చేయవచ్చన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వైద్యులకు వైద్య సిబ్బందికి ఎప్పటిటిస్ బి వాక్సినేషన్ను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైన ప్రజలందరూ ఈ వ్యాధి గురించి తెలుసుకొని, పరీక్ష చేయించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సంబంధించిన వైద్యులు అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రులు వైద్యులు తమ తమ పరిధిలో పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్, డాక్టర్ శ్రీధర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైరల్ జిల్లా కోఆర్డినేటర్ మధు, సిహెచ్వోలు పుట్ట సత్తయ్య, కాకిరాల వెంకటేశ్వర్లు, నామ్దేవ్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, వైద్యులు అమన్, డాక్టర్ రమ్య మరియు ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
### .జిల్లా కలెక్టర్ కె.హరిత

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 28,(విజన్ ఆంధ్ర )ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను 100 శాతం పెంపొందించి పాఠశాలలను బలోపేతం చేసే దిశగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని సిర్పూర్ -టి మండలం పారిగాం గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో గల ఇంకుడు గుంత, మూత్రశాలలు, విద్యార్థుల హాజరు సంఖ్య, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలను విద్యార్థుల నమోదు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. 6, 7 తరగతి విద్యార్థులలో గణితం, సైన్స్ సబ్జెక్టులలో గల పట్టణ సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని అంబేద్కర్ నగర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంతో పాటు నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని లోనవెల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు, రిజిస్టర్లు, ఓ.పి., ల్యాబ్, మందుల నిల్వల గదిని పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది, వైద్యులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు.

## సహజ సేద్యంతోనే నేలకు, పంటలకు రక్షణ: కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జులై 28(విజన్ ఆంధ్ర): రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్‌గా నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలసి కలెక్టర్ ఉట్నూర్ రైతు వేదిక నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. యూరియా, డీఏపీల మితిమీరిన వాడకం వల్ల నేల సారం తగ్గిపోతుందని, ఆవు పేడ, సేంద్రీయ ఎరువుల వినియోగంతోనే నేలకు రక్షణ లభిస్తుందన్నారు. జిల్లాలో వర్షపాతం లోటు ఉన్నందున అంతరసేద్యం, మల్చింగ్ పద్ధతుల ద్వారా తేమను కాపాడుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని, డీ-పట్టా రైతులకు కూడా మైక్రో ఇరిగేషన్‌పై భారీ సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. జిల్లాకు మరో 1,350 మెట్రిక్ టన్నుల డీఏపీ రానుందని, జొన్న కొనుగోలు బకాయిలు రూ.130 కోట్లను త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ.. శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ పాతకాలపు సేంద్రియ విధానాల వైపు రైతులు మళ్లాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ వ్యాపారుల మాటలు నమ్మి నకిలీ విత్తనాలు, ఫెర్టిలైజర్లు వాడి మోసపోవద్దని హెచ్చరించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ఈ ప్రాంతంలో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం, విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వ్యవసాయ అధికారులు, ఆదర్శ రైతులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు మెమొంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం తోనే మాదిగలకు విముక్తి వంగపల్లి



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 28 (విజన్ ఆంధ్ర)ఈ రోజు వరంగల్ జిల్లా కేంద్రం హరిత హోటల్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ముఖ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, మాదిగలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధికారం తోనే మాదిగలకు విముక్తి జరుగుతుందని అన్నారు ,తెలంగాణ రాష్ట్రంలో. మాదిగలు అత్యధికంగా జనాభా కలిగిన ఉన్నారు కానీ విద్య,ఆర్థిక ,రాజకీయ రంగాలలో వెనుక బడ్డారు, ఇకనుండి మాదిగలు రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు 32 సంవత్సరాల రిజర్వేషన్ హక్కుల కొట్లాట పూర్తయింది ఇక అధికారంలో భాగస్వామ్యంపై కోసం ఉద్యమాలు చేస్తామన్నారు. ఉద్యమాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించామని తెలంగాణలో 9% వర్గీకరణ ద్వారా మాదిగల రిజర్వేషన్ కొట్లాట పూర్తయిందని ఇక రాజ్యాధికారం లో భాగస్వామ్యం కోసం మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 32 ఏళ్లుగా మాదిగలు చేస్తున్న పోరాటం విజయం సాధించిందని ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అని తెలియజేస్తున్నాం అయితే రిజర్వేషన్ల కోసం జరిగిన కొట్లాట పూర్తి అయిందని కానీ రాజ్యాధికారం కోసం రాజ్యాధికారంలో మాదిగల వాటా కోసం కొట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాం . రాజ్యాధికారం లేని కులాలు చరిత్రలో అంతరించిపోతాయని మహనీయులు చెప్పిన మాటలను గుర్తు చేసుకోవాలన్నారు అందుకోసం రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు దీటుగా మాదిగలను రాజ్యాధికారం కోసం ఉద్యమాలు పోరాటలు చేస్తామన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు నామిండ్ల చిన్న స్వామి,ఎదనురీ యాకన్న, పందుల సంజీవ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ( ఎం ఎస్ ఎఫ్ ,) రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్, రాష్ట్ర నాయకులు రామంచ సారాన్న, గడ్డం బద్రన్న, అంజన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు కుమార్, భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట మహేష్, కొంగర స్వామి, కొమ్ముల యోశోభు, వెంకన్న, ఉట్ల మోహన్, గడ్డం శ్యామ్, మీసాల విజయ్, తదితరులు పాల్గొన్నారు,..

# అటవీ--రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి వేగం పెంచాలి

**జాయింట్ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ అంకిత్**
**గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత.. ప్రజలకు ఉపయోగపడే ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండొద్దు**
**జిల్లా స్థాయి అటవీ సంరక్షణ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**




కొత్తగూడెం బ్యూరో, జూలై 29(విజన్ ఆంధ్ర)జిల్లాలో అటవీ--రెవెన్యూ శాఖలకు సంబంధించిన భూ సమస్యలను కేటగిరీల వారీగా గుర్తించి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. అటవీ, రెవెన్యూ, పోలీసు, ఐటీడీఏ, ఇతర శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, అటవీ అనుమతులు, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.మంగళవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.పెండింగ్ భూ సమస్యలపై సమగ్ర సమీక్షసమావేశంలో అటవీ--రెవెన్యూ భూ వివాదాలు, పోడు భూముల సమస్యలు, ఆర్వోఎఫ్ఆర్ దరఖాస్తులు, జాయింట్ సర్వేలు, అటవీ అనుమతులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి పనులు, వన్యప్రాణుల సంరక్షణ, పర్యాటక అభివృద్ధి, వివిధ శాఖల పెండింగ్ ప్రతిపాదనలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ఏ సమస్యలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయో గుర్తించి, వాటిని కేటగిరీల వారీగా వర్గీకరించి దశలవారీగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే ప్రతిపాదనలు ఏ శాఖలోనూ పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు.జాయింట్ సర్వేలను వేగవంతం చేయానాగుపల్లి, లచ్చగూడెం, పాల్వంచ, ఉప్పుసాక, కరకగూడెం తదితర ప్రాంతాల్లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ--రెవెన్యూ భూ సమస్యలను జాయింట్ సర్వేల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు స్పష్టమైన పరిష్కారం అందించాలని సూచించారు.గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలే ప్రాధాన్యంగిరిజన గ్రామాల్లో బోర్‌వెల్లు, గ్రావెల్ రోడ్లు, తాగునీటి పథకాలు, విద్యుత్, వైద్య సేవలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు వంటి మౌలిక సదుపాయాలకు అవసరమైన అటవీ అనుమతులను అత్యవసర ప్రాతిపదికన మంజూరు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఆలస్యం కాకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి సమస్యపై ఆందోళనజిల్లాలో ఎల్‌నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, భూగర్భ జలాల మట్టం గత ఏడాది సగటు 6 మీటర్ల నుంచి ప్రస్తుతం 9 మీటర్లకు పడిపోయిందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని బోర్‌వెల్లు, మిషన్ భగీరథ, ఇతర తాగునీటి పథకాల అనుమతులను అత్యవసరంగా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ గృహాలకు అనుమతులపై స్పష్టతఇందిరమ్మ గృహాల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే నివాస గృహం ఉన్న స్థలంలో పునర్నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు అవసరమైన అటవీ అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. అయితే కొత్తగా అటవీ భూములను ఆక్రమించి గృహ నిర్మాణాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సాహం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.పోడు సాగుపై సమతుల్య దృక్పథంకొత్తగా అడవులను నరికివేసి పోడు సాగు చేపట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే సమయంలో చా ఏళ్లుగా పోడు సాగు చేస్తున్న గిరిజన రైతుల సమస్యలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ిoగరేణి విస్తరణ ప్రతిపాదనలపై చర్యలుసింగరేణి ఓపెన్‌కాస్ట్ విస్తరణకు సంబంధించిన అటవీ అనుమతులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.పోలీసు శాఖ పూర్తి సహకారంజిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు పోడు ప్రాంతాలకు వెళ్లే ముందు పోలీసు శాఖకు సమాచారం అందిస్తే తగిన భద్రత కల్పిస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.వన్యప్రాణుల వేటను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ములకలపల్లి, దమ్మపేట, దుమ్ముగూడెం ప్రాంతాల్లో ఇప్పటికే కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగుకు సంబంధించిన సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. 2017 నుంచి జిల్లాలో గంజాయి సాగుకు సంబంధించిన కేసులు నమోదు కాలేదని వెల్లడించారు.అడవి అంటే చెట్లు మాత్రమే కాదు -- డీఎఫ్‌వోజిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 4.10 లక్షల ఎకరాల అటవీ విస్తీర్ణం ఉందన్నారు. అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, అడవి అంటే కేవలం చెట్లు మాత్రమే కాదని, వన్యప్రాణులు కూడా అటవీ సంపదలో కీలక భాగమని వివరించారు.ఫేక్ ఆర్వోఎఫ్ఆర్ దరఖాస్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వన్యప్రాణుల వేట కోసం అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసే వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

860 ఆర్వోఎఫ్ఆర్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యాచరణజిల్లాలో ప్రస్తుతం 860 ఆర్వోఎఫ్ఆర్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు డీఎఫ్‌వో తెలిపారు. ప్రస్తుతం అన్ని అటవీ అనుమతులు ఆన్‌లైన్ విధానంలోనే జారీ అవుతున్నాయని, నాలుగు నెలల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు.పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టికిన్నెరసాని, భద్రాచలం, పర్ణశాల ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే అటవీ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు భద్రాచలంలోని 'భద్రగిరి మార్ట్' తరహాలో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఐటీడీఏ, సబ్ కలెక్టర్ సూచనలుఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, మిషన్ భగీరథ తదితర శాఖలకు సంబంధించిన సుమారు 20 ప్రతిపాదనలు ఫారం-బి అనుమతుల లేమితో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోడు సాగుకు సంబంధించిన 1,800 దరఖాస్తులు అందాయని, గిరిజన రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు.భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ బూర్గంపాడు ప్రాంతంలో జాయింట్ సర్వేలను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న అటవీ--రెవెన్యూ కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూచించారు.సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్లు, అటవీ, రెవెన్యూ, పోలీసు, ఐటీడీఏతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవ శాంతి యుత మహాదిక్షలను విజయవంతం చేయాలి

**దళిత క్రైస్తవులు ఐక్యం తో పోరాడి ఎస్సి హోదాను సాధించుకోవాలి**
**ఎన్ని తరాలు మారినా దళితుల మిద వివక్షత కొనసాగుతున్నాయి**
**రెండు రాష్ట్రాల్లో ఆగస్టు 3నుండి 7వ తేదీ వరకు 5రోజులు అన్నీ జిల్లా కేంద్రం లో దళిత క్రైస్తవ శాంతి యుత మహాదిక్షలను విజయవంతం చేయాలీ**
**ఆగస్టు 10న దళితుల మత స్వేచ్ఛ హక్కులు కాలరాసిన బ్లాక్ డే నిరసన గా సందర్భంగా హన్మకొండ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ వరకు దళిత క్రైస్తవ శాంతి యుత నిరసన ర్యాలీ నీ విజయవంతం చేయాలీ**



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 28 ( విజన్ ఆంధ్ర)దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ వరంగల్ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో ఈ సందర్భంగా దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగమాట్లాడుతూ దళిత క్రైస్తవుల ఎస్సి హోదాను సాధించడం కోసం ఆగస్టు 3 నుండి 7వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో దళిత క్రైస్తవ శాంతి యుత మహాదిక్షలను అందరు భాగస్వాములై విజయం వంతంచేయాలని పిలుపునిచ్చారు ఆగస్టు 10న దళితుల మత స్వేచ్ఛ హక్కులు కాలరాసిన బ్లాక్ డే నిరసనగా హన్మకొండ జిల్లా కేంద్రం డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ వరకు దళిత క్రైస్తవ శాంతి యుత నిరసన ర్యాలీ నీ విజయవంతం చేయాలీ దళిత సమాజం దళిత క్రైస్తవ సమాజం స్వచ్ఛంధంగా వచ్చి విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు .మతం వ్యక్తిగ తం – కులం సామాజికం కాబట్టి, సామాజిక వివక్ష ఉన్నంత కాలం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంటు సమా వేశం లో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను ఇవ్వా లని దేశంలోని అన్ని రాష్ట్రాల ఎం.పి లు మాట్లా డి,కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురా వాలని తెలిపారు.ఈ సామాజిక పీడన నుండి విముక్తి పొందేందుకు, ఆత్మగౌరవం కోసం అనేకమంది దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. అయితే, మతం మారినంత మాత్రాన వారి సామాజిక స్థితిగతులు లేదా వారిపై జరిగే వివక్ష మారలేదు. ఈ నేపథ్యంలో, దళిత క్రైస్తవులను కూడా ఎస్సీ (రాజ)లుగా గుర్తించాలనే డిమాండ్ కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసమే కాదు, అది ఒక ప్రాథమిక మానవ హక్కుల పోరాటం. అని అన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15 రోజున స్వాతంత్రం వచ్చింది. భారతదేశంలోని అన్ని కులాల సముదాయాన్ని భారత రాజ్యాంగం లో నాలుగు భాగాలుగా ఎస్సి, ఎస్టీ, బీసీ మరియు ఓసి కులాలుగా విభజించి 1950 జనవరి 26 రోజున నుండి అమలులోకి వచ్చింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచన చేసినారు.భారత రాజ్యాంగంలో ఈ క్యాటగిరిని ఆమోదం తెలపడం జరిగింది. భారత రాజ్యాంగంలోని 1950 ఆగస్టు 10న నాటి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కేవలం హిందూ మతంలోని దళితులకే ఎస్సీ హోదాను పరిమితం చేసింది 1950 ఆగస్టు 10న వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం, కేవలం హిందూ మతంలోని దళితులకు మాత్రమే ఎస్సీ ( ఎస్సీ ) హోదా కల్పించబడింది.హిందూయేతర మతాలకు వర్తించదు ఆ మతాలు సిక్కు, బౌద్ధం, జైన, పార్శి, ముస్లిం, క్రిస్టియన్ మతాలు.1953లో దళిత సిక్కుల కోసం పోరాటం చేసిన నాయకుడు తారాసింగ్ అనేక ఉద్యమాలు చేసి 1955లో కాకా కలేకర్ కమీషన్ ద్వారా (1956) లో దళిత సిక్కులు ఎస్సి హోదాను సాధించుకొన్నారు. 40ఏండ్లు పోరాటం చేసిన దళిత బౌద్ధలు (1990) ల్లోని ఎస్సి హోదాను సాధించుకున్నారు. అయితే, క్రైస్తవ మతాల్లోని దళితులకు మాత్రం నేటికీ 77ఏండ్లు ఈ హక్కు నిరాకరించబడుతోంది. ఇది భారత రాజ్యాంగం ప్రసాదించిన 'సమానత్వ హక్కు' (ఆర్టికల్ 14) , ఏ పౌరునికి కేవలం మతం, జాతి, కులం, లింగం , జన్మస్థలం ఆధారంగా రాష్ట్రం వివక్ష చేయకూడదు (ఆర్టికల్ 15) మరియు 'మత స్వేచ్ఛ' (ఆర్టికల్ 25) చెపుతున్నది .(ఆర్టికల్ 19) భావప్రకట స్వేచ్ఛకు భంగం కలుగద్దు ప్రాథమిక హక్కులకు భంగం కలుగద్దు అని భారత రాజ్యాంగం చెపుతుంది.1950 ఆగస్టు 10న 8నెలలు తరువాత ఆధిపత్య కులాలకు చెందిన మొట్టమొదటి భారతదేశ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ గారు ,మొట్టమొదటి ఈ దేశ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారు,మొట్టమొదటి ఈ దేశ హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు,సహాయ మంత్రి వి.యం అయ్యంగార్ గార్ల కుట్రలకు బలైన జాతి దళితులు ఎస్సిలు మాత్రమే భారత రాజ్యాంగం విరుద్ధంగా ఎస్సీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వల్ల దళితులకు మత స్వేచ్ఛ లేదు. ఓసి కులాలు (బ్రాహ్మణ, వైశులు, రెడ్లు, వేలుమ, కమ్మ, బనీయన్ సుమారుగా 40కులాలు) ,బీసీ కులాలు ( కాపు, గౌడ్, ముదిరాజ్, పద్మశాలి, యాదవ్, మంగలి నాయి బ్రాహ్మణ, వడ్రంగి చాకలి, పెరుక సుమారు 130 కులాలుగా), దళితులతోటి సామాజిక వివక్షతకు గురైన ఎస్టీ కులాల (లంబాడా, కోయ, గోండు, ఆదివాసీలు 30కులాలు) వారు చర్చ్ లకు వెళ్లితే,క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారి యొక్క క్యాటిగిరేషన్ మారదు, ఉద్యోగం పోదు, కులం మారదు కానీ దళితులు (ఎస్సి లు మాదిగ, మాల, డక్కలి, చిందుమాదిగ , బేడా జంగాలు, బైండ్లా, న్యాతకని 59 కులాలు) చర్చ్ లకు వెళ్లితే, క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే కులం మారి క్యాటిగిరేషన్ మారుతుంది ఉద్యోగం పోతుంది ఇది అన్యాయం చర్య కాదా" దళితులకు ఒక న్యాయం, ఆధిపత్య కులాలకు ఒక న్యాయమా" అందుకే దళితులు ఐక్యత ఉండి మత స్వేచ్ఛ రాజ్యాంగం హక్కు ను, దళిత క్రైస్తవులు ఎస్సీ హోదాను సాదించుకోవాలని పోరాటం జరుగుతుంది.కానీ వాస్తవం ఏమిటంటే గ్రామీణ ప్రాంతాల్లో ఒక వ్యక్తి మతం మారినప్పటికీ, సమాజం అతన్ని దళితుడిగానే చూస్తుంది. కుల వివక్ష అనేది మతాతీతమైన సామాజిక రుగ్మతగా కొనసాగుతూనే ఉంది. మరోవైపు మతం మారిన దళితుల ఆర్థిక స్థితిగతుల్లో పెద్దగా మార్పు రాలేదు. వారు నేటికీ అట్టడుగు వర్గాలుగానే జీవిస్తున్నారనేది నగ్నసత్యం. ప్రభుత్వ రిజర్వేషన్లు అందక దళిత క్రైస్తవులు నిర్లక్ష్యం చేయబడుతూనే ఉన్నారు. ?భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమానత్వం, ఆర్టికల్ 25 ప్రకారం మతపరమైన వివక్ష ఉండకూడదని చెబుతోంది. కేవలం మతం ప్రాతిపదికన ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని మేధావుల వాదనలో సత్యం ఉందనేది గుర్తించాలి. 2004 లో కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న అప్పటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ వేసి 2007 వరకు పూర్తిగా అధ్యయనం చేసి ఎస్సీ జాబితాలో చేర్చాలని స్పష్టంగా సిఫార్సు చేసింది.కులం అనేది పుట్టుకతో వచ్చేదని, అది మత మార్పిడితో పోదని ఈ కమిషన్ పేర్కొంది. ఈలెక్కన దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించకుంటే తీరని అన్యాయం చేయడమే అవుతుందని ప్రభుత్వాధినేతలు గుర్తించాలి. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం అంటే అది ఎవరికో ఇచ్చే దానం కాదు, అది దశాబ్దాలుగా జరుగుతున్న చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడం. కులం అనేది భారతీయ సమాజంలో ఒక చేదు నిజం. మతం మారినంత మాత్రాన కుల వ్యవస్థలో పేరుకుపోయిన వివక్ష తొలగిపోదు కాబట్టి, దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించడం ద్వారానే వారికి నిజమైన సామాజిక న్యాయం జరుగుతుంది.తమ హక్కుల గురించి గొంతెత్తాలి. నాయకత్వాన్ని నిర్మించుకోవాలి.క్రైస్తవ సంస్థలు కూడా తమలోని దళిత క్రైస్తవుల సమస్యలను గుర్తించి బాసటగా నిలువాలి. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చి గుర్తింపు ఇచ్చేలా ఐక్యంగా ముందుకు సాగాలి. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని "దళిత క్రైస్తవ ఐక్యవేదిక డీసీవ్ నిరంతరం పోరాటం చేస్తున్నది. దళిత క్రైస్తవుల ఎస్సి హోదాను సాధించడం కోసం ఆగస్టు 3నుండి 7వరకు అన్ని రాష్ట్రాల్లో దళిత క్రైస్తవ శాంతి యుత మహాదిక్షలను విజయవంతం చేయాలని తెలుగు రాష్ట్రాలలో ఉన్న బిషప్, పాస్టర్ ఫెలోషిప్, చర్చ్ లీడర్స్ దళిత సమాజం, దళిత క్రైస్తవ సమాజం, మేధావులు , ప్రజాస్వామికవాదులు కుల సంఘాలు , మహిళలు, అందరూ భాగస్వాములై విజయం వంతంచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ ఐక్యవేదిక– డీసీవ్ రాష్ట్ర నేతలు మాదాసి బిక్షపతి మాదిగ, సందేల లాజర్,ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, మేకల బాబు,సిలువేరు నగేష్, జన్ను శ్యామ్ పాస్టర్లు దైవసేవకులు బరిగల జనార్దన్, నలగంటి విల్సన్, పాస్టర్ చిదిరల ముకేష్, డాక్టర్ గణిపాక క్రాంతి,ఆరిశం శంకర్, ఈర్ల హరినాథ్, వెండి రాజు పాల్గొన్నారు

# అర్హులైన గిరిజనులకు పింఛను మంజూరు పత్రాలు అందజేత .జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 28,(విజన్ అంధ్ర)తెలంగాణ జీవనోపాధుల పథకం క్రింద అర్హులైన గిరిజనులకు వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో తెలంగాణ జీవనోపాదుల ప్రాజెక్టు క్రింద జిల్లాలోని తిర్యాణి, లింగాపూర్ మండలాలలో ఎంపికైన గ్రామాలలోని అర్హులైన గిరిజనులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జీవనోపాదుల పథకం క్రింద అర్హులైన గిరిజనులకు 100 శాతం పింఛన్లు, జాబ్ కార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గిరిజనుల ఆరోగ్యం, చిన్నపిల్లలకు టీకాలు, ఆహార భద్రతా కార్డులు, నైపుణ్యత శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత పెంపుదలకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డి.పి.ఎం. రామకృష్ణ, సర్పంచ్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారీ నుంచి అత్యంత భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 28,( విజన్ ఆంధ్ర)భారత వాతావరణ శాఖ ప్రాంతీయ వాతావరణ కేంద్రం, నాగ్‌పూర్ విడుదల చేసిన తాజా వాతావరణ హెచ్చరికల ప్రకారం ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు పలు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, గంటకు 40--50 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాలు, వాగులు, వంకలు, నదుల సమీపాలకు వెళ్లకుండా ఉండాలని, ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండరాదని తెలిపారు. భారీ వర్షాల కారణంగా రహదారులపై నీరు నిలువడం, రవాణాకు అంతరాయం కలగడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, బలహీన నిర్మాణాలకు నష్టం కలిగే అవకాశం ఉందని, రైతులు పంటలు, వ్యవసాయ పరికరాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు స్థానిక అధికార యంత్రాంగం, వాతావరణ శాఖ జారీ చేసే తాజా హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజారక్షణలో అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# శుద్ధి చేసిన మురుగు నీటిని సమర్థవంతంగా పునర్వినియోగం చేసుకునేందుకు కార్యాచరణ రూపొందించాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 28 (విజన్ ఆంధ్ర)శుద్ధి చేసిన మురుగు నీటిని సమర్థవంతంగా పునర్వినియోగం చేసుకునేందుకు కార్యాచరణ రూపొందించాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు.కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (మొహువా) అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (అర్బన్ ఛాలెంజ్ ఫండ్ – ఉసైఫ్ ) కింద గ్రేటర్ వరంగల్‌కు మంజూరైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ ) ప్రాజెక్టులో నిర్మించే సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (స్టప్స్ ) ద్వారా శుద్ధి చేసే నీటిని వివిధ రంగాల్లో ఎలా సమర్థవంతంగా పునర్వినియోగించుకోవాలనే అంశంపై మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులు, కన్సల్టేషన్ లతో వర్క్‌షాప్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న, జీడబ్ల్యూఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, భూగర్భ జలాల శాఖ,



నీటిపారుదల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, అటవీ శాఖ, ఎన్ఐటీ, కాకతీయ విశ్వవిద్యాలయం, కుడా, రైల్వే, పోలీస్, ప్రభుత్వ ఆసుపత్రులు, పాల డెయిరీ, మత్స్యశాఖ, జూ పార్క్ తదితర అధిక నీటి వినియోగ సంస్థల ప్రతినిధులు, స్టేక్‌హోల్డర్లు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యూజీడీ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన నీటిని సరస్సుల పునరుజ్జీవనం (లకే రేజువేనేషన్ ), ఉద్యానవనాల నిర్వహణ, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, ఇతర బల్క్ వాటర్ వినియోగదారుల అవసరాలకు వినియోగించడం ద్వారా మంచినీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని చెరువుల పునరుద్ధరణ కొరకు వినియోగిస్తున్నామని, భవిష్యత్తులో దానిని ప్రత్యామ్నాయ జల వనరుగా వినియోగించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు.సీడీఎంఏ కార్యాలయం నుంచి కన్సల్టెంట్లు లక్ష్మీప్రసన్న, సురభి, పాయల్ శుద్ధి చేసిన నీటి పునర్వినియోగానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించి, వివిధ శాఖలతో చర్చలు నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో ముకుందరెడ్డి, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, భూగర్భ జలాల శాఖ అధికారులు, జీడబ్ల్యూఎంసీ ఈఈలు రవికుమార్, మహేందర్, సంజయ్ కుమార్, మాధవి, సంతోష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు, నిపుణులు, స్టేక్‌హోల్డర్లు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ నటి పావలా శ్యామల కన్నుమూత

**- గుండెపోటుతో ఉస్మానియా ఆసుపత్రిలో తుదిశ్వాస...**



హైదరాబాద్,జూలై 28,(విజన్ ఆంధ్ర) : తెలుగు సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ సినీ నటి పావలా శ్యామల కన్నుమూశారు. అనారోగ్యంతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు అర్ధరాత్రి 1:52 గంటలకు గుండెపోటు రావడంతో మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. పావలా శ్యామల అనేక సినిమాల్లో, సీరియల్స్ లో కీలక పాత్రలు పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆమె మరణవార్తతో సినీ, రాజకీయ, సామాజిక వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు విస్తరణలో బాధితులను ఆదుకోండి

**-టీకేఆర్ కమాన్ నుంచి మందమల్లమ్మ వరకు నిర్మించనున్న ఫ్లైఓవర్**



ఎల్బీనగర్, జూలై 28 (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హస్తినాపురం టీకేఆర్ కమాన్ నుంచి మందమల్లమ్మ వరకు నిర్మించనున్న ఫ్లైఓవర్ నిర్మాణంలో భూములు, ఆస్తులు కోల్పోతున్నటువంటి బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని టి జి ఆర్ డి సి చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు విన్నవించారు. ఈ మేరకు బాధితులతో కలిసి మంగళవారం మంత్రితో సమావేశమై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో భూములు కోల్పోతున్న ఆస్తి యజమానుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. టీకేఆర్ కమాన్ నుంచి మందమల్లమ్మ వరకు నిర్మించనున్న ఫ్లైఓవర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన నేపథ్యంలో, ప్రస్తుతం 200 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ చేపట్టేందుకు అధికారులు భవనాలకు మార్కింగ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం కోసం ఇప్పటికే 150 అడుగుల వెడల్పుతో భూమిని ప్రభుత్వం సేకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టుకు 200 అడుగుల రోడ్డు అవసరం లేదని, ఇప్పటికే ఉన్న 150 అడుగుల వెడల్పు సరిపోతుందని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. 200 అడుగుల విస్తరణ అమలైతే దాదాపు 600 మంది ఆస్తి యజమానులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని, అనేక నివాసాలు, వాణిజ్య భవనాలు ప్రభావితమవుతాయని మంత్రికి వివరించడం జరిగిందన్నారు. 150 అడుగుల పరిధిలోనే పనులు చేపడితే ప్రజలకు కలిగే నష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలకు కనీస నష్టం కలిగే విధంగా ప్రాజెక్టు రూపకల్పనను పునఃపరిశీలించి, 150 అడుగుల రోడ్డు వెడల్పుతోనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశామన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ అభివృద్ధి పనులు కొనసాగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు.

## తాండూర్ వాసికి యునైటెడ్ అమెరికా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్






మంచిర్యాల బ్యూరో, జులై 28 (విజన్ ఆంధ్ర ) : రక్తదానంతో ప్రాణాలు కాపాడుతూ... పేదలకు చేయూతనిస్తూ... అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ మూడు దశాబ్దాలుగా మానవతను ఆచరణలో చూపిన సేవామూర్తికి అంతర్జాతీయ గౌరవం వరించింది. సమాజ సేవను జీవిత లక్ష్యంగా ఎంచుకుని మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న తెలంగాణ యువ సామాజిక సేవకుడికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాకు చెందిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయాలని నిర్ణయించింది. మంచిర్యాల జిల్లా తాండూర్ కు చెందిన కేశెట్టి సంతోష్ కుమార్ సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని ప్రకటించింది. మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రానికి చెందిన అభినవ కల్చరల్ సోషల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషనల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశెట్టి సంతోష్ కుమార్ కు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. అమెరికాకు చెందిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సెలెన్స్ సంస్థ సంస్థ ఆయనకు "డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్" గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేయాలని అధికారికంగా ప్రతిపాదించింది. ఈ మేరకు 2026 జూలై 17న యూనివర్సిటీ అధికారిక నామినేషన్ సభ్యురాలు డాక్టర్ అభినయ వాసవి ద్వారా మెమొరాండం, ప్రపోజల్ ను పంపించింది. 30 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు, పేదలకు సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు ఈ గౌరవానికి ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ పేర్కొంది. 2026 ఆగస్టు 29న పుదుచ్చేరిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేయనున్నట్లు యూనివర్సిటీ వెల్లడించింది. "కష్టాలు... కన్నీళ్లు.... ఎక్కడో... మా చేతులు అక్కడే..." అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ వేలాది మందికి అండగా నిలిచిన సేవామూర్తిగా కేశెట్టి సంతోష్ కుమార్ కు ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజల ఆదరణ!!

- **రూ.131 కోట్ల వైద్య సేవలు**
- **రికార్డు స్థాయిలో 5,067 డెలివరీలు**
- **రెండేళ్లలో 2,081 ఆర్థో సర్జరీలు**
- **100 పడకల ఆసుపత్రిగా విస్తరణ**
- **పెద్దపల్లి దవాఖానకు కొత్త రూపు**
- **విప్ చింతకుంట విజయ రమణరావు**





పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 28 (విజన్ ఆంధ్ర): పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి గత రెండున్నరేళ్లలో వైద్య సేవల పరంగా గణనీయమైన పురోగతి సాధించి ప్రజల విశ్వాసాన్ని చూరగొంటోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని స్వయంగా సందర్శించిన ఆయన వార్డులను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవల విస్తరణపై వివరాలు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా రూ.131 కోట్లకు పైగా విలువైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించామని తెలిపారు. రూ.40 లక్షలతో కంటి, చెవి, ముక్కు, గొంతు, దంత, చర్మ, ఆర్థోపెడిక్ తదితర విభాగాలకు అత్యాధునిక వైద్య పరికరాలు సమకూర్చినట్లు చెప్పారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం ప్రత్యేక "ఎస్ఎన్సియు"ను ఏర్పాటు చేసి వార్మర్లు, ఫోటోథెరపీ యూనిట్లు, వెంటిలేటర్, సీప్యాప్ వంటి పరికరాలను అందుబాటులోకి తెచ్చామని, దాదాపు 990 మంది శిశువులకు రూ.9 కోట్ల వ్యయంతో చికిత్స అందించామని వివరించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి సేవలను మరింత మెరుగుపరిచినట్లు తెలిపారు. ఆసుపత్రికి కొత్త అంబులెన్స్‌ను కూడా అందజేసినట్లు చెప్పారు. రెండేళ్లలో 2,081 ఆర్థో సర్జరీలు, 6,478 జనరల్ సర్జరీలు, 216 దంత శస్త్రచికిత్సలు, 3,096 కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అలాగే 40 వేలకుపైగా అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు, వేలాది ఈసీజీలు, టూ–డీ ఎకో పరీక్షలు, ల్యాబ్ పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో 5,067 ప్రసవాలు నిర్వహించి తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రెండున్నరేళ్లలో ఐదు లక్షలకు పైగా రోగులకు ఉచిత మందులు పంపిణీ చేసి కోట్ల రూపాయల విలువైన చికిత్స అందించామని చెప్పారు. గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనగా, ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో విశ్వాసం పెరిగి రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఆసుపత్రి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు.

రూ.52 కోట్లతో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆధునిక ఆసుపత్రిగా విస్తరిస్తున్నామని, వచ్చే ఏడాది ప్రారంభంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానంలో నిలవడానికి వైద్యులు, సూపరింటెండెంట్, సిబ్బంది, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఈ అభివృద్ధిని రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా తీసుకెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి అధికారులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ధూంధాం కళాకారులకు ఉద్యోగాలు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**ఘనంగా తెలంగాణ ధూంధాం కళాకారుల బోనాల జాతర**



కళాకారుల ఐక్యతను చాటేందుకు రాష్ట్రంలో మొదటి సారి బోనాలు నిజామాబాద్ జూలై28:( విజన్ ఆంధ్ర) : తెలంగాణ ధూంధాం నిజామాబాద్ జిల్లా కళాకారుల బోనాల జాతర ఘనంగా నిర్వహించామని జిల్లా అధ్యక్షులు ఆర్టీసీ శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ ధూంధాం నిజామాబాద్ జిల్లా కళాకారుల వేదిక ఆధ్వర్యంలో బోనాల జాతర కార్యక్రమాన్ని ఐక్యత కోసమే జరిపామన్నారు. మంగళవారం మాక్లూర్ మండలంలోని ఓట్యాట్ పల్లి లో ఒడ్డేటవ్వ వద్ద బోనాలు సమర్పించారు. ముందుగా గ్రామంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కళాకారులు పూల మాల వేశారు. కామన్ నుంచి డప్పు దరువులతో శివ సత్తుల, పోతరాజు నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం వేదిక ఏర్పాటు చేసి కళాకారులు తెలంగాణ ఉద్యమ ఉద్యమ పాటలు అలరించాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆర్టీసీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అష్ట గంగాధర్, కోశాధికారి రాంపూర్ సాయి లు మాట్లాడుతూ.. జిల్లా కళాకారుల ఐక్యత చాటేందుకు అమ్మ వారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం కోసం కష్టపడిన అర్హులైన అన్ని విభాగాల్లో ఉన్న కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కళాకారులకు ఉద్యోగాలు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలన్నారు. అన్ని నియోజకవర్గాలలో జిల్లా ధూంధాం కళాకారుల ఆధ్వర్యంలో త్వరలో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉపాధ్యక్షురాలు రేలారే రేలా గంగా మాట్లాడుతూ కళాకారులకు మంచి జరగాలని అమ్మ ఆశీర్వాదం కోసం బోనం సమర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఇలాంటి కార్యక్రమం మొదటి సారి నిజామాబాద్ లో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అన్ని జిల్లాలు మా ఐక్యతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కళాకారులకు ఉద్యోగాలు, ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. తెలంగాణ వచ్చిన కళాకారుల జీవితాలు పూర్తిగా మారలేదని, ఎంతో దుర్భరంగా ఉన్నాయని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం కళాకారుల త్యాగాన్ని గుర్తించాలన్నారు. జిల్లా లోని కళాకారులు ఒక కుటుంబంగా ఒకే దగ్గర కలవడం ఉద్యమ సమయాన్ని గుర్తు చేశాయన్నారు. ఉద్యోగాల కోసం కళాకారులు వెయ్యి కండ్లతో ఎదిరి చూస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి అందించే సహాయం తొందరగా అందించాలని కోరారు. ఈ బోనాల కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంగా, గోదావరి, సాయి లోవోల, సవిత, రాజేందర్ , సలహాదారులు పస్కా నర్సయ్య, పాశం కుమార్, బొడ్డెన్న యాదవ్, కోకిల నాగరాజు, సహాయ కార్యదర్శి కర్క రమేష్, క్రాంతి కుమార్, గోరకంటి రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేందర్, ప్రశాంత్ రెడ్డి, మహేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చిట్టిబాబు, మాదాసు గోపి, తోగరి నర్సయ్య, చిన్న రాజేందర్, రవి నాయక్, డప్పు సంతోష్, మనోజ,దివ్య, మానస, స్రవంతి, సమత, లత, శ్వేత జిల్లా ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనలో అలుపెరుగని పోరాటం చేద్దాం

- **రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ పిలుపు**
- **నాగర్ కర్నూల్ జిల్లా ఐ జే యు ఐదవ కార్యవర్గ సమావేశం**
- **అధ్యక్షత వహించిన అధ్యక్షులు పి విజయకుమార్.**
- **విశిష్ట అతిథులుగా మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కే నాగరాజ్ గౌడ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాధవరావు సిందే**




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర): జర్నలిస్టులకు రావలసిన హక్కులపై వారికి జరిగే అన్యాయంపై ప్రతి ఐజే యు కార్యకర్త పోరాటం చేయాలని , ఏ రాజకీయ పార్టీకి మన సంఘం అనుకూలం కానీ ప్రతికూలం కానీ కాదని కేవలం జర్నలిస్టుల ప్రయోజనం కాపాడమే లక్ష్యమని టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అయిదవ కార్యవర్గ సమావేశం తెలకపల్లి మండలం కేంద్రంలోని శివగంగ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పి విజయకుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మధు గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కే నాగరాజ్ గౌడ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాధవరావు సిందే , నేషనల్ కౌన్సిల్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆర్ సురేష్ కుమార్లు జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మన యూనియన్ బలోపేతం అయినందున ఇతర యూనియన్ వారికి కంటగింపుగా మారిందని మనల్ని చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఈ కుట్రలో మన సభ్యులు ఎవరు పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తామని ఆయన ప్రకటించారు. ఆగస్టు మొదటి వారంలో అక్రిడేషన్ కమిటీల ఏర్పాటు పూర్తయితాయని ఆగస్టు 15 లేదా 20 తేది వరకు హెల్త్ రికార్డ్ ల గురించి ప్రకటన వస్తుందని ఆయన అన్నారు .నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి వన్ బై థర్డ్ బస్సు పాస్ లకు సంబంధించి ప్రాసెసింగ్ నడుస్తుందని త్వరలోనే అది కూడా పూర్తవుతుందని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించేందుకు యూనియన్ విడతల వారీగా పోరాటం చేస్తుందన్నారు. యూనియన్, ప్రెస్ అకాడమీ ,ప్రభుత్వం వేర్వేరని ఒక దానికి ఒకటి లంకె పెట్టి అపఖ్యాతి పాలు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్న యత్నాలను మన సభ్యులు అప్రమత్తంతో తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు నాగర్ కర్నూల్ జిల్లాలోని కార్యవర్గ సభ్యులు ప్రతి ఒక్కరు మాట్లాడుతూ సంఘం ఐక్యతకు విచిన్నతం చేసేటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తూ ఆ మేరకు తీర్మానం చేశారు. యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని ఎవరిని ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తప్పవని మధు గౌడ్ హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఈ విజయకుమార్ మాట్లాడుతూ యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత గత ఏడాది కాలంగా యూనియన్ బలోపేతానికి సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని కల్వకుర్తి అచ్చంపేట ఇతర నియోజకవర్గాలలో జర్నలిస్టులకు వచ్చిన సమస్యలపై జిల్లా కార్యవర్గం స్పందించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించడం జరిగిందని సవివరంగా వివరించారు. జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకొని నిర్ణయాలు చేపట్టిన కార్యక్రమాలు నివేదిక సమర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు ముబిన్ ఖాన్ మాట్లాడుతూ నాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడంలో కొందరు కల్పిస్తున్న ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు దీనికి స్పందించిన రాష్ట్ర కార్యదర్శి పాటించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని కొంతమంది అసూయతో అవగాహన లేకుండా చేస్తున్న ఈ వ్యవహారాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు జిల్లా కమిటీ ఈ విషయంలో తీసుకొని కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వాలని త్వరితగతిన మూడవ అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించాలని వినతి పత్రం ఇవ్వాలని కూడా సూచించారు.. ఐ జేయు నాగర్ కర్నూల్ జిల్లా వాట్సాప్ గ్రూపులలో ఇతర యూనియన్ లో ఉన్నవారుకు సభ్యత్వం ఉన్న కూడా పేర్లు లేని వారిని గుర్తించామని వాటిని సరిచేయాలని కూడా సమావేశం నిర్ణయించింది రానున్న కాలంలో జర్నలిస్టుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని కూడా సూచించారు విశిష్ట అతిథులుగా హాజరైన మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాధవరావు సిందే మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఐజేయూ సభ్యులు జర్నలిస్టుల కోసం చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మత్తుతుంటుందని హామీ ఇచ్చారు సమస్యలను గుర్తించి యూనియన్ సభ్యులు సమన్వయంతో వ్యవహరించి పోరాటం చేయాలని కూడా పిలుపునిచ్చారు.

# కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ పథకాలలో నకిలీ ధృవీకరణ పత్రాల ముఠా బట్టబయలు


- **కామారెడ్డిలో ఆన్‌లైన్ సేవా కేంద్రంలో అక్రమాలపై పోలీసుల దాడులు**
- **ముగ్గురు నిందితుల అరెస్ట్.. నకిలీ రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు స్వాధీనం**
- **సంక్షేమ పథకాల దుర్వినియోగంపై కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర**




కామారెడ్డి: కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించి అక్రమంగా దరఖాస్తులు సమర్పిస్తున్న ముఠాను కామారెడ్డి పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర హెచ్చరించారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆర్ఎంఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చందారి సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. తన పేరుతో, అధికారిక హోదాతో నకిలీ వయస్సు ధృవీకరణ, తొలి వివాహ ధృవీకరణ పత్రాలు తయారు చేసి, నకిలీ సంతకాలు, అధికారిక రబ్బరు ముద్రను దుర్వినియోగం చేస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం వినియోగిస్తున్నట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా భిక్కనూర్‌లోని లహరి జిరాక్స్ అండ్ ఆన్‌లైన్ సెంటర్పై దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, భిక్కనూర్‌కు చెందిన తోడెంగల రాజా నరేందర్, తోడెంగల రాజలింగం నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సేవా కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల కోసం అవసరమైన పత్రాలు సేకరించి, ఒక్కో దరఖాస్తుకు రూ.4,500 నుంచి రూ.5,000 వరకు వసూలు చేసేవారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న బోయిని ప్రసాద్ సహకారంతో ప్రభుత్వ వైద్యాధికారుల పేర్లతో నకిలీ సంతకాలు, నకిలీ రబ్బరు ముద్రలు ఉపయోగించి వయస్సు, తొలి వివాహ ధృవీకరణ పత్రాలు తయారు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్ సీపీయూ, ఎల్‌సీడీ మానిటర్, కీబోర్డ్, మౌస్, మూడు మొబైల్ ఫోన్లు, నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు, స్టాంప్ ప్యాడ్, నకిలీ సంతకాల కోసం ఉపయోగించిన పెన్నులు, డిజిటల్ రికార్డులు సహా ఇతర నేర సంబంధిత వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అక్రమంగా సమర్పించిన దరఖాస్తుల సంఖ్య, ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టం, లబ్ధిదారుల వివరాలు, మరెవరైనా ఈ నేరంలో భాగస్వాములయ్యారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. కేసును సాంకేతిక ఆధారాలతో ఛేదించి నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ మధుసూదన్, టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన





కృష్ణ మండలం (విజన్ ఆంధ్ర) జులై 28 : చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ... ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని, యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

**- ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**





న్యూఢిల్లీ, జూలై 28 ( విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పలువురు కేంద్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, టీఆర్ ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర తదితరులకు వినతిపత్రాలు అందజేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ పాస్ లను గత కోవిడ్ సందర్భంగా రద్దు చేశారని, ఈ సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తూ జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని వారు కోరారు. జర్నలిస్టులకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించే విషయం పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్కాల సమ్మయ్య గౌడ్, కె.రమాదేవి, పద్మనాభరావు,నాయకులు గోపాల్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- భూగర్భ జలాల సంరక్షణకు విస్తృతంగా ఫామ్ పాండ్ లు నిర్మించుకోవాలి**

**- కౌట్ల (కె) గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొనజిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



నిర్మల్ జిల్లా,జూలై 28,(విజన్ ఆంధ్ర); అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల (కె) గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారు మూడ నాగవ్వ కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. లబ్ధిదారురాలు, అధికారులతో కలిసి రిబ్బను కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. అనంతరం ఇంటిని మొత్తాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు అందిన డబ్బుల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హట్ సర్వేను పరిశీలించారు. అంతకుముందు గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కల్పించిన వసతులను వాకబు చేశారు. విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, గ్రామస్తుల వినతి మేరకు కేటాయింపు పూర్తి అవగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇళు ్ల అర్హులకు అందిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సొంత స్థలాలు ఉన్న ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ ను పరిశీలించారు. రైతులంతా ఫామ్ పాండ్ ల నిర్మాణాలకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్ దుమాల రాజు, ఉప సర్పంచ్ రఘు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దుందిబి వాగులో ఇసుక మాఫియా రాజ్యం

**- రాయపల్లి గ్రామ అక్షయ కల్ప డైరీ పక్కన వందలాది ఫిల్టర్ ఇసుక మట్టి కుప్పలు**

**- రాయపల్లి గ్రామ అక్షయ కల్ప డైరీ పక్కన వాగులో అడ్డగోలు తవ్వకాలు**

**- వందలాదిగా వెలసిన మట్టి కుప్పలు, ఫిల్టర్ ఇసుక డంపులు**

**- అక్షయ కల్ప పాలకేంద్రం పక్కన మామిడి తోటలోనూ డంపులు**

**- రాత్రింబవళ్లు జేసీబీలు, ట్రాక్టర్లతో ఇసుక తరలింపు**

**- వర్షాలు లేక బోర్లు ఎండుతుండగా రైతుల ఆవేదన**

**- అధికారులు రాకముందే పారిపోతున్న వాహనాలు**

**- ఇసుక దోపిడిని అరికట్టాలని రైతుల డిమాండ్**




జడ్చర్ల, జులై 28, (విజన్ ఆంధ్ర): రాజాపూర్ మండలం రాయపల్లి గ్రామంలో ఇసుక మాఫియా రోజురోజుకు పెరిగిపోతోంది. అక్షయ కల్ప డైరీ ఫామ్ పక్కన ఉన్న దుందిబి వాగులో కొందరు అక్రమార్కులు వాగును అడ్డగోలుగా తవ్వుతున్నారు. వాగు పక్కన వందలాదిగా మట్టి కుప్పలు, ఫిల్టర్ ఇసుక డంపులు వెలిశాయి. అంతేకాకుండా అక్షయ కల్ప పాలకేంద్రం పక్కన ఉన్న ఓ మామిడి తోటలోనూ వందలాదిగా ఫిల్టర్ ఇసుక మట్టి కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి. జేసీబీలు, ట్రాక్టర్లు, టిప్పర్లతో రాత్రింబవళ్లు తవ్వకాలు జరుగుతున్నాయి. వర్షాలు లేక ఇప్పటికే బోర్లు ఎండిపోతున్నాయి. ఇలా వాగును తవ్వేస్తే భూగర్భ జలాలు ఇంకా తగ్గిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో బోర్లలో నీళ్లు పోయడం లేదు. ఇలాంటి సమయంలో వాగులో ఇసుక తవ్వకాలు రైతులకు తీరని నష్టం కలిగిస్తున్నాయని వారు ఆవేదన చెందుతున్నారు. రైతులు అధికారులకు సమాచారం ఇస్తే అధికారులు వచ్చేలోపే జేసీబీ, ట్రాక్టర్లు, టిప్పర్లు అక్కడి నుంచి పారిపోతున్నాయి. పట్టపగలే వాగులోకి వాహనాలతో వచ్చి తవ్వుతున్నా ఎవరూ అడిగే నాథుడే లేడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీసు వాహనాల సంరక్షణ.. ప్రతి ఒక్కరి బాధ్యత

**- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**- పెట్రోకార్లు, బ్లూకోల్ట్స్, ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎస్పీ**

**- వాహనాల నిర్వహణ కోసం టైర్లు, బ్యాటరీల పంపిణీ**

**- బెస్ట్ డ్రైవర్లకు రివార్డులు.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు హెచ్చరిక**







వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 28 (విజన్ ఆంధ్ర) : పోలీసు శాఖపై ప్రజల్లో ఏర్పడే తొలి అభిప్రాయం సిబ్బంది క్రమశిక్షణతో పాటు వారు వినియోగించే ప్రభుత్వ వాహనాల నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర సమయంలో పరుగులు తీసే పోలీసు వాహనాలు ఎల్లప్పుడూ అత్యుత్తమ స్థితిలో ఉండేలా చూసుకోవడం ప్రతి పోలీసు డ్రైవర్ బాధ్యతని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని, పి.ఎస్ పరిధిలోని పెట్రో కార్లు, బ్లూకోల్ట్స్, అలాగే స్పెషల్ బ్రాంచ్, సీసీఎస్ సిబ్బంది వినియోగిస్తున్న గ్లామర్ ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**సాంకేతిక ప్రమాణాల పరిశీలన విడిభాగాల పంపిణీ**

తనిఖీల్లో భాగంగా వాహనాల బాహ్య, అంతర్గత పరిశుభ్రతతో పాటు ఇంజిన్ పనితీరు, బ్రేకులు, క్లచ్, కూలెంట్, ఇంజిన్ ఆయిల్, టైర్ల పరిస్థితి. లైట్లు, సైరన్లు, భద్రతా ప్రమాణాలు. వాహన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల నిర్వహణ మరింత బలోపేతం చేసేందుకు గాను అవసరమైన బ్యాటరీలు, టైర్లను సిబ్బందికి అందజేశారు.

**ప్రభుత్వ ఆస్తిని సొంత వాహనంలా కాపాడుకోవాలి**

"పోలీసు వాహనం అనేది కేవలం ప్రభుత్వ ఆస్తి మాత్రమే కాదు.. పోలీసు శాఖ క్రమశిక్షణకు, సేవా నిబద్ధతకు, ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీక. ప్రతి డ్రైవర్ తనకు అప్పగించిన వాహనాన్ని సొంత వాహనం కంటే ఎక్కువ బాధ్యతతో సంరక్షించాలన్నారు." అత్యవసర సేవలు, ఎస్కార్ట్ విధులకు వెళ్లే సమయంలో భద్రతకు ప్రాధాన్యమిస్తూ నిర్దేశిత వేగ పరిమితిని పాటించాలి. పోలీసులు చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, స్వయంగా ఆచరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలి. పోలీస్ స్టేషన్ల వారీగా ఎం.టి.ఆర్.ఐ. ద్వారా వాహనాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**ఉత్తమ సేవలందిస్తే రివార్డులు.. నిర్లక్ష్యానికి చర్యలు**

వాహనాల పరిశుభ్రత, సాంకేతిక నిర్వహణ, సకాలంలో సర్వీసింగ్ చేస్తూ ఆదర్శంగా నిలిచే డ్రైవర్లకు శాఖ తరఫున ప్రోత్సాహక రివార్డులు అందజేస్తామని ఎస్పీ ప్రకటించారు. అదే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించే వారిపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీఎస్పీ వీరారెడ్డి, ఎమ్.టి.ఓ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఎస్సైలు మంజునాథ్ రెడ్డి, నరేష్, పరమేశ్వర్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డితో పాటు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాములకు రక్షకుడు... ప్రజలకు ప్రాణధార!

## - సర్పాలపై భయాన్ని అవగాహనగా మార్చిన 'స్నేక్ రెస్క్యూ' జిమ్ సంతోష్



కొత్తగూడెం బ్యూరో జూలై 29(విజన్ ఆంధ్ర) : పాము కనిపిస్తే భయంతో చంపేయాలనే ఆలోచన ఇప్పటికీ చాలా మందిలో కనిపిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో పాములను చంపకుండా సురక్షితంగా పట్టి అడవిలో విడిచిపెట్టడంతో పాటు ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించడాన్ని జీవిత ధ్యేయంగా మార్చుకున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హనుమాన్ బస్తీకి చెందిన జిమ్ సంతోష్.

రామవరం ప్రాంతంలో జిమ్ కోచ్‌గా పనిచేస్తున్న సంతోష్, సామాజిక సేవ పట్ల ఆసక్తితో మాస్టర్స్ ఇన్ సోషల్ వర్క్ (ఎంఎస్‌డబ్ల్యూ) పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణపై ఆసక్తి పెంచుకున్న ఆయన, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పాముల బెడద ఎక్కువగా ఉండటంతో జనావాసాల్లోకి వచ్చిన సర్పాలను చంపకుండా సురక్షితంగా పట్టి అటవీశాఖ అధికారుల సమక్షంలో అడవుల్లో విడిచిపెట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ప్రాణధార ట్రస్ట్‌తో సేవల విస్తరణ**

2007లో మిత్రులతో కలిసి ప్రాణధార ట్రస్ట్ను స్థాపించిన సంతోష్, స్నేక్ రెస్క్యూ సేవలను వ్యవస్థీకృతంగా కొనసాగిస్తున్నారు. పాములను ఎలా సురక్షితంగా పట్టాలి, ఎలా వ్యవహరించాలనే అంశాలపై ఆసక్తి ఉన్న యువకులకు శిక్షణ ఇచ్చి స్వచ్ఛంద సేవకులను తయారు చేశారు. గత 16 సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోకి వచ్చిన వందలాది సర్పాలను సురక్షితంగా పట్టి అటవీ ప్రాంతాల్లో విడిచిపెడుతున్నారు.

**స్నేక్ హెల్ప్‌లైన్‌గా సేవలు**

సర్పాల రెస్క్యూతో పాటు పాము కాటు ఘటనల్లో కూడా సంతోష్ సేవలు అందిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ఫోన్ వచ్చిన వెంటనే బాధితులకు ప్రాథమిక సూచనలు అందిస్తూ, సమీప ఆసుపత్రికి తరలించాలని సూచిస్తున్నారు. ఆసుపత్రులకు చేరిన బాధితులను కలిసి, లక్షణాల ఆధారంగా పరిస్థితిని అంచనా వేసి వైద్యులతో చర్చిస్తూ బాధితులకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

**అవగాహనే ప్రధాన ఆయుధం**

పాములపై ఉన్న అపోహలు తొలగించేందుకు సంతోష్ వందలాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన్యప్రాణి వారోత్సవాలు, సింగరేణి డే వంటి అధికారిక కార్యక్రమాల్లో సజీవ సర్పాలను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. "పాములు రైతులకు మిత్రులు. పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర ఎంతో కీలకం. దేశంలో సుమారు 300కు పైగా సర్ప జాతులు ఉండగా, తెలంగాణలో 42 రకాల పాములు ఉన్నాయి. వాటిలో కేవలం నాలుగు జాతులు మాత్రమే విషపూరితమైనవి. పాము కాటు మరణాలకు ప్రధాన కారణం అవగాహన లోపమే" అని సంతోష్ చెబుతున్నారు.

**సేవలకు గుర్తింపు**

సామాజిక సేవలను గుర్తించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అనంతరం తెలంగాణ ప్రభుత్వం సంతోష్‌కు నాలుగు సార్లు ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు ప్రదానం చేశాయి. అదేవిధంగా సావిత్రిబాయి పూలే చారిటబుల్ ట్రస్ట్, యంగ్ ఇండియా సంస్థల నుంచి జాతీయస్థాయి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఆయన సామాజిక సేవను గుర్తించిన జిల్లా అధికారులు కొత్తగూడెం మున్సిపాలిటీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించారు.

**ఎదురవుతున్న సవాళ్లు**

సర్పాల రెస్క్యూ కోసం అర్ధరాత్రులు, భారీ వర్షాలు, మారుమూల గ్రామాలకు వెళ్లాల్సి రావడం సాధారణమని సంతోష్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా చేరుకునేందుకు వాహనం, సర్పాలను సురక్షితంగా పట్టేందుకు ప్రత్యేక పరికరాలు, హ్యాండ్ గ్లౌజులు వంటి రక్షణ సామగ్రి అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల నుంచి మరింత సహకారం లభిస్తే సేవలను మరింత విస్తరించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు**

ప్రతి సంవత్సరం జూలై 16 ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా ప్రాణధార ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పార్కుల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పాముల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. పాములను చంపకుండా... ప్రజలను కాపాడుతూ... ప్రకృతిని పరిరక్షిస్తూ రెండు దశాబ్దాలకు చేరువవుతున్న జిమ్ సంతోష్ సేవలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాయి.

# పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం

**- ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి,**

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.**



కోడేరు జూలై 28 (విజన్ ఆంధ్ర) మండల పరిదిలోని పస్పుల గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండలం పస్పుల గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని డిజిటలైజేషన్ కేంద్రాలను సందర్శించి, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ పనులను నిశితంగా పరిశీలించారు. ఓటర్ల వివరాల నమోదు, మ్యాపింగ్, పెండింగ్ దరఖాస్తులు, వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల నమోదుపై అధికారులను ప్రశ్నించి పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,డ.. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి ఓటరు వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులేకుండా రూపొందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. గ్రామంలోని 71వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 1,116 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 938 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసి 84 శాతం ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే 72వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 852 మంది ఓటర్లు ఉండగా, 727 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసి 85 శాతం ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. ఈ వివరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, మిగిలిన ఓటర్ల సమాచారాన్ని వేగంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంకా ఎంత మంది ఓటర్ల మ్యాపింగ్ పెండింగ్‌లో ఉందని, దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు నమోదు చేశారా, మరణించిన ఓటర్ల వివరాలను ఎన్నికల నిబంధనల ప్రకారం తొలగించేందుకు అవసరమైన ఆధారాలను సేకరించారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉన్న వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వలస వెళ్లిన ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వారి వివరాలను సేకరించాలని, అవసరమైతే కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం పొందాలని కలెక్టర్ సూచించారు. మరణించిన ఓటర్లకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను సేకరించి ఎన్నికల నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, ఎటువంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా పూర్తి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, ప్రతి నమోదును మరోసారి పరిశీలించిన అనంతరం మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువైన ఆగస్టు 3వ తేదీలోగా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్య సాధన దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జమీల్,ఆర్.ఐ సురేందర్ , పోలింగ్ బూత్ స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## అడవి పులుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఫారెస్ట్ అధికారులు




కొల్లాపూర్ జూలై 28 : (విజన్ ఆంధ్ర) : నల్లమల అడవుల్లో ఉండే పులుల సంరక్షణపై ముక్కుడిగుండం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సును కొల్లాపూర్ ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ రేంజ్ అధికారి వాణికుమారి మాట్లాడుతూ, వనజీవుల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా, ఎప్పటి నుంచో చిన్నపాటి విద్యార్థులకు అడవుల పరిరక్షణ, పులుల సంరక్షణ గురించి అవగాహన కల్పించడం అవసరమన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర సూచన మేరకు, ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా ఈనెల జూలై 29న అచ్చంపేట డివిజన్ పరిధిలోని కొల్లాపూర్ రేంజ్ పరిధిలోని ముక్కుడిగుండం గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ రేంజ్ సెక్షన్ అధికారి ముజీఫ్ ఘోరి, ఉద్యోగి దినేష్ పులుల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. పులులను సంరక్షించడం ద్వారా సమగ్ర పర్యావరణ వ్యవస్థను కాపాడవచ్చునని వారు తెలిపారు. సెక్షన్ అధికారి ముజీఫ్ ఘోరి చెప్పారు. అమ్రాబాద్ ప్రాంతంలోని టైగర్ ను 2016లో కెమెరాటావ్ ద్వారా గుర్తించి ప్రయోజనకరమైన శాస్త్రీయ పర్యవేక్షణ, నిరంతర సంరక్షణ చర్యల వల్ల నివాస ప్రాంతాల పరిరక్షణ సకారాత్మకంగా సాగి 2026 నాటికి పులుల సంఖ్య 44కి పెరిగిందని వివరించారు.ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంలో విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ పోటీల్లో పులుల సంరక్షణ చర్యలపై వ్రాసిన విద్యార్థులకు బహుమతులు ఫారెస్ట్ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులైన ముజీఫ్ ఘోరి, దినేష్ కుమార్, బీట్ అధికారులు నవీన్, నాగార్జున గౌడ్, లలిత, పాఠశాల హెచ్ఎం లక్ష్మీ కాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## “జలసిరి“తో భూగర్భ జలాలు పెంచాలి

**- ప్రతి ఇంటా ఇంకుడు గుంత తప్పనిసరి: మంత్రి సీతక్క**



ములుగు జూలై 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన లి“జలసిరి“లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లిదనసరి అనసూయ సీతక్కలి పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ “ఇంటింటికి ఇంకుడు గుంత“ నిర్మించాలని, నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ ద్వారా పంటకుంటలు, ఊటకుంటల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి , భగవాన్ రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి ఎంపీడీవో సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పని వేళల్లోనే వెటర్నరీ ఆసుపత్రికి తాళం

**- బీజేపీ మండల అధ్యక్షుడు ఆగ్రహం.**



ములుగు జూలై 28 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : మల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రిని బీజేపీ మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన పని వేళల్లోనే ఆసుపత్రి మూసివేసి ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రజలకు సేవలు అందాల్సిన సమయంలో ఆసుపత్రికి తాళం వేయడం బాధ్యతారాహిత్యం. అత్యవసర సమయంలో రైతులు ఎవరిని సంప్రదించాలి?“ అని ప్రశ్నించారు. ఆసుపత్రి వద్ద డాక్టర్లు, సిబ్బంది పేర్లు, సంప్రదింపు నంబర్లు, పని వేళల వివరాలు కూడా ప్రదర్శించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అన్ని వెటర్నరీ ఆసుపత్రుల్లో సిబ్బంది వివరాలు, అత్యవసర నంబర్లు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని బైకని మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్శనలో మండల ఉపాధ్యక్షుడు కొండ యుగేందర్, బండి బాబు, జనరల్ సెక్రెటరీ ఎండిగ రాజు, కార్యదర్శి పోతరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

**- నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలి**

**- కలెక్టర్ హేమంత్ సహదేవరావు**



ములుగు జూలై 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మంగళవారం కలెక్టర్ బోర్కడే హేమంత్ వాసుదేవరావు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ల్యాండ్‌స్కేపింగ్, అంతర్గత రహదారులు, పచ్చదనం, విద్యుత్ దీపాలు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, ఉద్యానవన పనుల పురోగతిని సమీక్షించారు.“ప్రజలకు అన్ని శాఖల సేవలు ఒకే చోట మెరుగైన వాతావరణంలో అందించేలా నూతన కలెక్టరేట్ ను ఆదర్శంగా తీర్చిద్దాలి. మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, భవన సముదాయం పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా చూడాలి“ అని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్, ఆర్ అండ్ బి ఈఈ శ్యామ్ సింగ్, మునిసిపాలిటీ కమిషనర్ సంపత్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత ఐ చెకప్ పేరిట మోసం..!!

**- కళ్లద్దాలు కొంటేనే చెకప్ ఉచితం.. లేదంటే రూ. 200 ఫీజు**

**- బోర్డులపై ‘ఫ్రీ‘ అని ప్రచారం.. తీరా లోపలికి వెళ్తే దగా..!**

**- ఆప్టికల్ షాపుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం.**







సరూర్‌నగర్ (హైదరాబాద్), జులై 28 (విజన్ ఆంధ్ర ) : ఉచిత కంటి పరీక్షల పేరుతో అమాయక వినియోగదారులను బురిడీ కొట్టిస్తున్న ఘటనలు సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని పలు ఆప్టికల్ సెంటర్లలో వెలుగులోకి వస్తున్నాయి. షాపుల ముందు పెద్ద పెద్ద అక్షరాలతో “ఫ్రీ చెకప్“ అని బోర్డులు తగిలించి, తీరా లోపలికి వెళ్లిన తర్వాత రకరకాల నిబంధనలు పెడుతూ ఆప్టికల్ యజమానులు దందా సాగిస్తున్నారు.

**బాధితుల ఆవేదన..**

అసలు నిబంధన: కంటి పరీక్ష ఫ్రీగా చేయించుకోవాలంటే తమ షాపులోనే రూ. 1,000 కి పైగా విలువైన కళ్లద్దాలు (స్పెట్స్) కొనుగోలు చేయాలని నిర్బంధిస్తున్నారు. ఒకవేళ కళ్లద్దాలు తీసుకోకపోతే కంటి పరీక్షకు రూ. 150 నుండి రూ. 200 వరకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. మోసపూరిత ప్రకటనలు: బయట బోర్డుపై ‘ఫ్రీ‘ అని రాసి, లోపల షరతులు విధించడం స్పష్టమైన మోసమని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

**అధికారులు తక్షణమే స్పందించాలి..**

ఇటువంటి నకిలీ, మోసపూరిత ప్రకటనలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సరూర్‌నగర్‌లోని ఆప్టికల్ షాపులపై సంబంధిత వినియోగదారుల హక్కుల పరిరక్షణ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే ముద్దు!

**- ఎల్‌నినో వేళ తక్కువ నీటితో అధిక లాభాలు సాధించాలి**

**- ‘రైతు నేస్తం’ 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 28 (విజన్ ఆంధ్ర) : ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్‌గా ప్రారంభించిన ‘రైతు నేస్తం’ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని, వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శాఖాపూర్ (వై) గ్రామ రైతు వేదికలో కలెక్టర్ రైతులతో కలిసి వీక్షించారు. మంత్రి తుమ్మల ఈ వర్చువల్ వేదికగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఉద్యాన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అధిక రాబడి సాధించాలంటే ఉద్యాన పంటల సాగు ఎంతో లాభదాయకమని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల స్వభావాన్ని బట్టి సమతుల్య ఎరువులను వినియోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి జలాశయాలు నిండితేనే సాగునీరు విడుదల చేసే అవకాశం ఉంటుందని, రైతులు కేవలం సాగునీటి లభ్యతపైనే ఆశలు పెట్టుకోకుండా అప్రమత్తం కావాలన్నారు. కందులు, మినుములు, వేరుశెనగ వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని కోరారు. ముఖ్యంగా ‘వనపర్తి వేరుశెనగ‘కు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల సలహాలు తీసుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని పిలుపునిచ్చారు.

విత్తనాల పంపిణీ.. అధికారులకు పురస్కారాలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు మినుముల విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులను, అలాగే విశేష సేవలందించిన వ్యవసాయ శాఖ అధికారులను ప్రశంసా పురస్కారాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, గ్రామ సర్పంచ్ నికిత, తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ-ఉద్యాన శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గడువులోగా నాణ్యతతో భూ రీ-సర్వే!

**- రైతుల సమక్షంలోనే సరిహద్దులు గుర్తించాలి**

**- మల్కాపూర్, పుల్లారెడ్డికుంట గ్రామాల్లో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ తనిఖీ**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 28 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామాల భూ రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఘన్‌పూర్ మండలంలోని మల్కాపూర్, కొత్తకోట మండలంలోని పుల్లారెడ్డికుంట గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ భూ రీ-సర్వే పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వే బృందాలు తప్పనిసరిగా రైతుల సమక్షంలోనే భూ సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. డ్రోన్లు, రోవర్ల వంటి అత్యాధునిక సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, భూ విస్తీర్ణం నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత ఖచ్చితత్వంతో సర్వే నిర్వహించాలని ఆదేశించారు.

నాణ్యతలో రాజీ పడొద్దు!

రీ-సర్వే పూర్తయిన భూములకు సంబంధించిన వివరాలను ఆలస్యం చేయకుండా వెంటనే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని, భూ యజమానుల వివరాలు, సరిహద్దులు, విస్తీర్ణం నమోదులో ఎలాంటి లోపాలు లేకుండా పక్కాగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని, ప్రతి దశను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడీ శ్రీనివాసులు, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే బృందాలు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతిలో ‘సున్నా’ ఫెయిల్ కావాలి!

**- గణితం, ఇంగ్లీష్, ఫిజిక్స్‌పై ప్రత్యేక దృష్టి.. ఆగస్టు 4, 5, 6 తేదీల్లో పరీక్షలు**

**- కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

**- ఎంఈఓలతో సమీక్షా సమావేశం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 28 (విజన్ ఆంధ్ర) : వచ్చే పదో తరగతి వార్షిక పరీక్షల్లో గణితం, ఇంగ్లీష్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంగ్లీష్, ఫిజిక్స్ స్టడీ మెటీరియల్ తయారీ అంశంపై సంబంధిత ఉపాధ్యాయులు, ఎంఈఓలతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ప్రత్యేక స్టడీ మెటీరియల్.. 3 నెలల ప్రత్యేక తరగతులు

గతేడాది గణితంలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ సత్ఫలితాలనిచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. అదే బాటలో ఈ ఏడాది గణితంతో పాటు ఇంగ్లీష్, ఫిజిక్స్ సబ్జెక్టులకు కూడా ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. సిద్ధమైన ఇంగ్లీష్, ఫిజిక్స్ ప్రత్యేక పాఠ్య పుస్తకాల ప్రింటింగ్ పనులను రాబోయే వారం రోజుల్లో పూర్తి చేసి, ఆగస్టు 12వ తేదీ నాటికి పాఠశాలల ఉపాధ్యాయులకు పంపిణీ చేయాలి.ఆగస్టు 4, 5, 6 తేదీల్లో పదో తరగతి విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ఆబ్జెక్టివ్ తరహా పరీక్షలు నిర్వహించాలి. ఈ పరీక్షల ఆధారంగా సబ్జెక్టుల్లో వెనుకబడిన (స్లో లెర్నర్స్) విద్యార్థులను ప్రాథమికంగా గుర్తించాలి. గుర్తించిన విద్యార్థులకు కొత్త స్టడీ మెటీరియల్‌తో మూడు నెలల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సబ్జెక్టులపై పూర్తి అవగాహన కల్పించాలి. మండల విద్యాధికారులతో నిర్వహించిన వేరు వేరు సమావేశంలో పాఠశాలల పనితీరు, మౌలిక సదుపాయాలపై కలెక్టర్ మార్గదర్శకం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలను వెంటనే ‘యూడైస్‘ పోర్టల్‌లో ఆన్‌లైన్ నవీకరణ చేయాలి. బడి బయట పిల్లలు లేకుండా చూసి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. ఎంఈఓలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పాఠశాలలను తనిఖీ చేస్తూ, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి అవసరమైన సూచనలు అందించాలి. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, మండల విద్యాధికారులు, ఈడబ్ల్యూఐడీసీ, ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాల వినియోగంలో బాధ్యత ముఖ్యం

**- గన్ లైసెన్స్ హోల్డర్లకు పోలీసు కార్యాలయంలో అవగాహన సదస్సు**

**- ప్రతి లైసెన్స్‌ను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 28 (విజన్ ఆంధ్ర) : గన్ లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్కరూ ఆయుధాలను కేవలం చట్టబద్ధమైన అవసరాలకే వినియోగిస్తూ, సమాజ భద్రత పట్ల అత్యంత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్పష్టం చేశారు. ఆయుధాన్ని కలిగి ఉండటం ఒక హక్కు మాత్రమే కాదని, ప్రజల ప్రాణ, ఆస్తుల భద్రతను కాపాడే గురుతర బాధ్యత కూడా అని గుర్తుచేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో గన్ లైసెన్స్ హోల్డర్ల కోసం ప్రత్యేక అవగాహన మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి లైసెన్స్‌ను ఎస్పీ స్వయంగా పరిశీలించి, నిబంధనలు, రెన్యువల్, భద్రత, చట్టపరమైన బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రభుత్వం గన్ లైసెన్స్ మంజూరు చేయడం అంటే చట్టాన్ని గౌరవిస్తూ సమాజ భద్రతను పరిరక్షించే బాధ్యతను నమ్మకంతో అప్పగించడమేనని తెలిపారు. ఆయుధాలను వ్యక్తిగత కక్షలు, భూవివాదాలు, రాజకీయ విభేదాలు, సామాజిక కార్యక్రమాల్లో ప్రదర్శించడానికి లేదా ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా ప్రదర్శించినా, బెదిరింపులకు పాల్పడినా, నిర్లక్ష్యంగా నిర్వహించినా పోలీసు శాఖ ఉపేక్షించదని తేల్చిచెప్పారు.

సమయానికి రెన్యువల్ తప్పనిసరి

ప్రతి గన్ లైసెన్స్ హోల్డర్ తన లైసెన్స్ గడువును పరిశీలించుకుంటూ, ముగియకముందే తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన లైసెన్స్‌తో ఆయుధాన్ని కలిగి ఉండటం చట్టప్రకారం నేరమని గుర్తుచేశారు. ఆయుధాలను సురక్షితమైన ప్రదేశాల్లో ఉంచుతూ, అనుమతి లేని వ్యక్తుల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

లైసెన్స్‌దారు మరణిస్తే ఆయుధం డిపాజిట్ చేయాలి

లైసెన్స్ హోల్డర్ మరణించిన వెంటనే వారి కుటుంబ సభ్యులు లేదా వారసులు ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా జిల్లా పోలీసు కార్యాలయానికి సమాచారం అందించి, ఆయుధాన్ని వెంటనే పోలీసులకు అప్పగించాలని ఆదేశించారు. అనంతరం చట్టబద్ధంగా రద్దు లేదా వారసత్వ బదిలీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇలాంటి కేసులను వెంటనే గుర్తించి, రద్దు ప్రక్రియ వేగవంతం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో గన్ లైసెన్స్ హోల్డర్లు పోలీసు శాఖకు భాగస్వాములుగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సీఐ ఏ. శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డితో పాటు జిల్లాలోని ఎస్సైలు, గన్ లైసెన్స్ హోల్డర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

**- నిజామాబాద్ పార్లమెంట్ పరిధి రైల్వే ప్రాజెక్టులపై వినతి**



నిజామాబాద్ జులై28:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అర్వింద్ ధర్మపురి ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వేలకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నవీపేట రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (=ాదీ) మంజూరు చేయాలని, అలాగే డిచ్‌పల్లి రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి (=ాదీ) నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గడంతో పాటు, రైల్వే క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాలు నివారించబడి ప్రయాణ భద్రత మరింత మెరుగుపడుతుందని ఎంపీ వివరించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఇటీవల ఇందల్వాయి మరియు జానకంపేట వద్ద నూతన రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు (=ాదీం) మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారికి ఎంపీ అర్వింద్ ధర్మపురి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, ప్రయాణికుల భద్రత మరియు రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు.

## క్షయ రహిత భారత్ మన అందరి లక్ష్యం



నిజామాబాద్ జులై28:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలో మంగళవారం ఈ రోజు నిర్వహించిన టీబీఎంబీఏ 2.0 మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ డా. రాజశ్రీ మేడమ్ గమరియు డీటీసీఓ డా. దేవి నాగేశ్వరి మేడమ్ సందర్శించారు. 28వ వార్డు కార్పొరేటర్ శ్రీ మహేందర్ నిక్షయ్ మిత్రగా సేవలందిస్తున్న నేపథ్యంలో, క్షయవ్యాధి రోగులకు అందిస్తున్న విలువైన సహకారానికి గుర్తింపుగా డీఎంహెచ్ఓ మేడమ్, డీటీసీఓ మేడమ్ మరియు ఎస్ఆర్ నగర్ యూపీహెచ్‌సీ సిబ్బంది కలిసి కార్పొరేటర్ గారిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా, ఛాతీ ఎక్స్-రే, ఇతర ఉచిత వైద్య పరీక్షలు వంటి అవసరమైన ఆరోగ్య సేవలను ప్రజలకు వారి వార్డులోనే అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజారోగ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసినందుకు కృతజ్ఞతా సూచకంగా 28వ వార్డు కార్పొరేటర్ మల్కాయి మహేందర్ గారు నిక్షయ్ మిత్ర గా 4 ఫుడ్ కిట్స్ ఎదీ రోగులకి ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో డీఎంహెచ్ఓ డా. రాజశ్రీ మేడమ్ గారిని మరియు డీటీసీఓ డా. దేవి నాగేశ్వరి మేడమ్ గారిని శాలువాతో సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్షయ నియంత్రణ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిన్నిస్ రికార్డు సాధించిన కరాటే విజేతలకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అభినందనలు



ఎల్బీనగర్, జులై 28 (విజన్ ఆంధ్ర ): గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 1,212 మంది విద్యార్థులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటి గిన్నిస్ బుక్ రికార్డు కైవసం చేసుకున్న ఎల్బీనగర్ ప్రాంత విద్యార్థులను, వారి శిక్షకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ... చిన్న వయస్సులోనే మార్షల్ ఆర్ట్స్‌లో అంతర్జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించడం ఎల్బీనగర్ నియోజకవర్గానికి గర్వకారణమని కొనియాడారు. క్రీడలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరాటే అకాడమీ ప్రతినిధులు, కోచ్‌లు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కోలుకోవాలని వేయి స్తంభాల గుడిలో బీఆర్ఎస్ నేతల అర్చనలు



ములుగు జూలై 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బుధవారం హనుమకొండ వేయి స్తంభాల దేవాలయంలో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు చేసి సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థించారు. ఆయన వెంట జన్ను రాంబాబు, రాజేష్, నవీన్, సంతోష్, విజయ్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట ఇచ్చారు, నిలబెట్టుకోండి

**- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఆశలు..**
**- కోమటిరెడ్డి బ్రదర్స్ చేతిలో నల్గొండ..**
**- మాట నిలబెట్టుకోవాలని డిమాండ్..**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 28, (విజన్ ఆంధ్ర): తెలంగాణ కాంగ్రెస్ లో మంత్రివర్గ విస్తరణ చర్చలు వేడెక్కాయి. ఈ నేపథ్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు మరోసారి ప్రధానంగా వినిపిస్తోంది. యువజన కాంగ్రెస్ నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎంపీగా, ఎమ్మెల్యేగా సుదీర్ఘ అనుభవం ఉన్న కోమటిరెడ్డి ఇప్పుడు మంత్రి పదవిపై గట్టి ఆశలు పెట్టుకున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ చేతిలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఉందనడంలో ఎవరికీ సందేహం లేదు. పార్టీ ఏదైనా గెలిచే దమ్మున్న నాయకుడిగా రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉంది. పార్టీలకతీతంగా అభిమానం సంపాదించుకున్న నేతగా ఆయనకు పేరుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, చారిటబుల్ ద్వారా పేదలకు ఇండ్ల నిర్మాణం చేయించడం, వైద్య సహాయం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. సేవల ద్వారా ప్రజలకు మరింత దగ్గరవుతున్నారు. అందుకే మంత్రి పదవి వస్తే మరింత సేవ చేసే తత్వం ఆయనదని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్ల ముందు అధిష్టానం ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ "మాట నిలబెట్టుకోవాలి" అని రాజగోపాల్ వర్గం గట్టిగా డిమాండ్ చేస్తోంది. అధిష్టానం నిర్ణయం కోసం ఆయన అభిమానులు, క్యాడర్ అంతా ఎదురుచూస్తున్నారు. ఈ అంశంపై పార్టీ సీనియర్ నాయకులు కూడా కీలకంగా స్పందించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది"అని వారు అభిప్రాయపడుతున్నారు. ఆయన అనుభవం, సామాజిక సమీకరణాలు, గెలుపు సామర్థ్యం పార్టీకి పెద్ద ప్లస్ అవుతుందని సీనియర్లు చెబుతున్నారు. అయితే ఇదే సమయంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంత్రులను తప్పించి యువజన నాయకులకు అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానానికి సూచించారు. దీంతో కోమటిరెడ్డి అనుభవం వర్సెస్ జనంపల్లి యువత అనే చర్చ ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ కు, అనిరుద్ కు మొగ్గు చూపుతుందో లేదో అనేది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది...

# వంట సిబ్బందిపై ప్రధానోపాధ్యాయుడి దౌర్జన్యం!!

**- 90 మంది విద్యార్థుల నోటికాడి అంబలిని నేలపాలు చేసిన పెంట్లవెల్లి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు?**
**- విద్యార్థులకు క్రమశిక్షణను నేర్పాల్సిన ప్రధానోపాధ్యాయుడే క్రమశిక్షణ ను తప్పాడు?**
**- పాఠశాలలో ఉన్న సమస్యలను బయటకు చేరవేస్తున్నారని వారిపై కక్ష సాధింపు పెంచుకున్నాడా? ఈ హెడ్మాస్టర్?**
**- తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు పెంట్లవెల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సందర్శించాలి**




కొల్లాపూర్ జూలై 28: (విజన్ ఆంధ్ర) : నాగర్కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు మంగళవారం వంట సిబ్బంది పాఠశాలలో ఉన్న 90 మంది విద్యార్థుల కోసం కాచిన అంబలినీ సమయానికి అందించలేదని, అంటూ కాచిన వేడిఅంబలి నేలపాలు చేశాడు అని వంట సిబ్బంది పత్రిక రిపోర్టర్ల ద్వారా విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు.

**విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే దారి తప్పితే ఎలా ?**

ఎక్కడైనా ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు ,విద్యాబుద్ధులను చక్కటి విద్యను ,చక్కటి నడవడికను, క్రమశిక్షణను నేర్పిస్తుంటారు . తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దారి తప్పకుండా




చిన్నతనం నుండి విద్యార్థులకు ఉపాధ్యాయులు వెదురుదబల్ల నిలబడి ఉపాధ్యాయుల మేధాశక్తిని మొత్తాన్ని విద్యార్థుల కోసం ధారపోస్తూ విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి చేరవేస్తారు. కానీ అలాంటి ఉపాధ్యాయుడే క్రమశిక్షణను తప్పి పాఠశాలలో వంట సిబ్బంది మహిళలపై కక్ష సాధింపును పెంచుకున్నాడా?. మంగళవారం రోజు ఉదయం 10: గంటలకు విద్యార్థులకు అంబలిని ఉండడానికి ఆఫీస్ సబార్డినేటర్ అంబలికి సంబంధించిన సామాగ్రిని 15 నిమిషాలు లేటుగా వంట సిబ్బందికి అందజేశాడు. ముందే కట్టెల పొయ్యి పై వంటను చేసే వంట సిబ్బంది 11 గంటల 5 నిమిషాలకు అంబలిని తయారు చేసి ఆరబెట్టారు. 5,, 10, నిమిషాలు లేటు అయింది అని విద్యార్థులకు క్లాసులు డిస్టర్బ్ అవుతాయని అంటూ, ప్రధానోపాధ్యాయుడు మనసులో ఏదో పెట్టుకుని ఆ అంబలి అండను లాగుతూ వంట మహిళలు ఈ ఒక్క రోజుకు పొరపాటు జరిగింది సార్ వదిలేయండి రేపటి నుంచి సరైన సమయానికి అందిస్తామని ఎంత ప్రాధేయపడ్డ పెంట్లవెల్లి బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు వినకుండా, అండను లాగి వంటరూము ముందు ఉన్న పాఠశాల ఆవరణ లో నేలపాలు చేశాడు. అంతటితో ఆగకుండా తన మాటలతో వాళ్లను గాయపరిచే మాటలను మాట్లాడుతూ, వేధింపులకు గురి చేశాడు అని వంట సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో ప్రధానోపాధ్యాయులు మారారు, వచ్చి వెళ్లారు కానీ ,ఇలాంటి ప్రధానోపాధ్యాయుని మేము ఎక్కడ చూడలేదని వాళ్ళు అన్నారు.ప్రభుత్వం మాకు అందిస్తున్న మద్దతు ధరకు బయట కిరాణా కొట్టుల్లో ఉండే ధరలకు చాలా వ్యత్యాసం ఉందని అయినా మేము విద్యార్థులు మా పిల్లల భావిస్తూ వాళ్లకు పొట్ట నింపాలని మేము తక్కువ వేతనానికి పాఠశాలకు వచ్చి వంట చేస్తుంటే మా కష్టానికి తోడు అవ్వాల్సిన ఈ ప్రధానోపాధ్యాయుడే మాపై ఆరోపణలు నిందలు వేస్తూ పదిమందిలో మమ్మల్ని అగౌరవపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని వాళ్లు కన్నీరు మున్నీరవుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

**పెంట్లవెల్లి బాయ్స్ హై స్కూల్లో విద్యార్థులకు వండిన భోజనాన్ని కొందరు పంతుల్లే తింటే ఎలా ?**

విద్యార్థులకు వన్డే మధ్యాహ్న భోజనాన్ని కొందరు ఉపాధ్యాయులే ఒకరోజు నలుగురం ఉన్నామని, బాక్సుల్లో పెట్టుకొని వెళ్లి తినడం. ఒకరోజు ముగ్గురం ఉన్నామని ఒక రోజు ఇద్దరం ఉన్నామని ఆ అన్నాన్ని తీసుకెళ్లి తినడం అలవాటుగా చేసుకున్నారని వంట సిబ్బంది పత్రిక ముఖంగా వీడియోలలో మాట్లాడుతూ విషయాన్ని తెలిపారు. అలా వాళ్ళు తినడం వల్ల విద్యార్థులు ఒకానొక సందర్భంలో విద్యార్థులు పస్తులుండి అలాగే పాఠాలు విని ఇంటికి వెళ్లాల్సిన తినే పరిస్థితి పెంట్లవెల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నెలకొందని, వేళల్లో వేతనాలు పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు కొందరు, విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్నం భోజనాన్ని తినడం ఎంతవరకు కరెక్ట్ అని ఇలాంటి వాటిపై నిగా పెట్టాల్సిన ఈ ప్రధానోపాధ్యాయుడు వాళ్లకు సపోర్టుగా ఉంటూ మళ్లీ మా వంట సిబ్బందిపై కండిషన్లు మాట్లాడుతూ మాపై లేనిపోని దౌర్జన్యపుతో కూడిన ఆరోపణలు చేయడం తగదని వాళ్ళు ఆరోపించారు.

**వస్తువులన్నీ ప్రధానోపాధ్యాయుడిస్తే వంట చేయడానికి మాకేం అభ్యంతరం లేదు!**

వంటకు సంబంధించిన సామాగ్రి నూనె పప్పు ఉప్పు ఇతర అన్ని రకాల కూరగాయలను గుడ్లను పెంట్లవెల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడే కొనుగోలు చేసి మా వంట సిబ్బందికిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేకుండా చక్కగా వంట చేసి పెడతామని వాళ్లు తెలిపారు. రోజువారి కూలి మాదిరిగా తమకు మార్కెట్లో ఎంతైతే కూలి ఉందో అంతా చొప్పున కట్టిస్తే చాలని ఈ కఠినమైన నిబంధనలో మేము వంట చేయలేమని రోజురోజుకు మార్కెట్లో ధరలు మండిపోయి అయినా మేము నానా ఇబ్బందులు పడుతూ కిరాణా కొట్టులో ఉద్దీర్లు తెచ్చి వంట చేస్తున్నామని వారు తెలిపారు.

**ఈ విషయంపై పెంట్లవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర ప్రధానోపాధ్యాయుడు వివరణ కోరగా**

వంట మనుషులు ఉదయం వేళలో సమయపాలన పాటించడం లేదని, మంగళవారం రోజు విద్యార్థులకు 11 గంటలకు ఇవ్వాల్సిన అంబలిని 11 :10 నిమిషాలకు లేటుగా కాచారని అది నీళ్లుగా ఉడికి ఉడకకుండా ఉందని అందుకోసమే దాన్ని కింద పోశానని ఆయన తెలిపాడు.

# నేడు పాలమూరులో తీన్మార్ మల్లన్న సందడి...

**- దేవరకద్ర బహిరంగ సభలో పాల్గొన్న మల్లన్న...**
**- జెండా, ర్యాలీ, సభతో హోరెత్తించేందుకు సిద్ధమైన టీఆర్పీ..**
**- 20 వేల మందితో బలప్రదర్శన...**



మ్మడి పాలమూరు జిల్లా బ్యూరో , జూలై 28, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేడు మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటన చేయనున్నారు. ఆయన రాకతో పాలమూరు జిల్లా రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. దేవరకద్రలో జరిగే బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనీ ప్రసంగించనున్నారు. ఈ జరగనున్న బహిరంగ సభను టీఆర్పీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఉదయం ఏనుగొండ 2వ వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించి తీన్మార్ మల్లన్న తన పర్యటనను ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి పాలమూరు యూనివర్సిటీ వరకు వేలాది వాహనాలతో భారీ కార్ ర్యాలీ చేపట్టనున్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండడంతో ర్యాలీ అంతటా జనసంద్రంగా మారనుంది. కార్ ర్యాలీ అనంతరం నేరుగా దేవరకద్రకు చేరుకుని భారీ బహిరంగ సభలో తీన్మార్ మల్లన్న ప్రసంగించనున్నారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక అభివృద్ధి అంశాలపై ఆయన కీలక ప్రకటనలు చేయనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సభపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సభకు పార్టీ కార్యకర్తలతో పాటు బీసీ సంఘాల నాయకులు మరియు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. టీఆర్పీ నాయకత్వం ఈ పర్యటన ద్వారా జిల్లాలో పార్టీ బలాన్ని చాటి చెప్పాలని లక్ష్యంగా పెట్టుకుంది. తీన్మార్ మల్లన్న రాకతో పాలమూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈ సభతో జిల్లాలో టీఆర్పీ ఉనికిని అందరూ గుర్తించేలా చేయడమే పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది.

# ఎథిక్స్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే..

**- పారదర్శక విచారణకు హామీ..**
**- స్పీకర్,మంత్రి శ్రీధర్ బాబు, చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో చర్చలు...**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 28, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ శాసనసభలో నేడు ఎథిక్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎథిక్స్ కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ సభ్యులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి (+వీ=) పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో మరోసారి ఎథిక్స్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కమిటీ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కారం చూపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎథిక్స్ కమిటీ బాధ్యతలపై స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబు కూడా పలు సూచనలు చేశారని సమాచారం.

# ఫీజుల బకాయి - బిజెపి లడాయి - 40 లక్షల సంతకాలతో కాంగ్రెస్ కు దీజీవీ వార్నింగ్

## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల వెంటనే విడుదల చేయాలి...



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 27, (విజన్ ఆంధ్ర) : తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలలిపై భారతీయ జనతా యువమోర్చా భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో "ఫీజుల బకాయి – దీజీవీ లడాయి" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థులతో సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా కల్వకుర్తిలోని వివిధ కాలేజీల్లో విద్యార్థులతో మమేకమయ్యారు.

కాలేజీల్లో సంతకాల సేకరణలి

గవర్నమెంట్ మోడ్రన్ డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కాలేజ్, న్యూ ఏరా కాలేజ్ సహా పలు కాలేజీల్లో విద్యార్థులను కలిసి వారికి రావలసిన బకాయిల గురించి వివరించారు. ఒక్కొక్క విద్యార్థి చేత తమకు రావాల్సిన బకాయి మొత్తాన్ని రాయించి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ధన్నోజు నరేష్ చారి మాట్లాడుతూ,గడిచిన 5 సంవత్సరాలుగా ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి రూ.5000 చొప్పున రావాలి. అంటే ఒక్కొక్కరికి రూ.25,000 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉంది" అని ఆరోపించారు.

కాంగ్రెస్ పై విమర్శలు

అధికారంలోకి వచ్చే ముందు విద్యార్థినులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు




ఇస్తామని కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో దీజీవీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. జిల్లా కన్వీనర్ బోడ నరసింహ మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి విద్యార్థులను మరచిపోయిందని విమర్శించారు. వెంటనే ఫీజు రీఎంబర్స్మెంట్ ను విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, దీజీవీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, రాష్ట్ర మాజీ వాదీజ కార్యవర్గ సభ్యులు సురేందర్ గౌడ్, మండల జనరల్ సెక్రెటరీ బచ్చలకూర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నైతికతకు ప్రతీక జైపాల్ రెడ్డి

**- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



ఢిల్లీ: రాజకీయాల్లో నైతికతకు ప్రతీక కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతిని పురస్కరించేకొని సీఎం రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. విద్యార్థి నాయకునిగా ప్రస్థానం ప్రారంభించిన జైపాల్ రెడ్డి తన తుది శ్వాస వరకు విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని సీఎం పేర్కొన్నారు. తన విషయ పరిజ్ఞానం, వాగ్ధాటితో అటు ప్రజలు, ఇటు పార్లమెంట్‌లో తనదైన ముద్ర వేసిన ఘనత జైపాల్ రెడ్డిదని సీఎం తెలిపారు. ఆయన ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రోహిణ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.

# చెరువుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయండి

## -ఎంఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ వినతి

ఎల్బీనగర్, జూలై (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి చెరువుల యొక్క అభివృద్ధి, చెరువుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధికి దోహదపడండి అంటూ మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కిగౌడ్ ఎంఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు వికాస్ మహతోకు విన్నవించారు. టిజిఆర్డిసి చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బోర్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బానోతు సుజాతనాయక్, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వజీర్ ప్రకాష్ గౌడ్ తదితరులతో కలిసి చెరువుల సంరక్షణపై కమిషనర్ కు మాజీ ఎంపీ క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల సుందరీకరణ, సీసీ రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను ప్రజలకు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా నాగోల్, బండ్లగూడ చెరువులు, సాహెబ్ నగర్ లోని కాప్రాయి చెరువులను సుందరీకరణ చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని ఎల్బీనగర్ జోనల్ కు సూచించినట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో రానున్న బోనాల పండుగకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు, ఎల్ పి టి మార్కెట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడం కోసం రోడ్డు పై నిర్మించిన ఫుట్ పాత్ ను సరిచేయాలని, నాగోల్, బండ్లగూడ, సాహెబ్ నగర్ చెరువుల సుందరికరణ చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. హయత్ నగర్ పాత విలేజ్ రోడ్డు విస్తరణ సందర్భంగా ఇళ్లు, ఆస్తులు కోల్పోయే వారికి నష్టపరిహారం చెల్లించాలని, అభివృద్ధి పనులు అన్నింటికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. రోడ్ల విస్తరణ నష్టపరిహారం కోసం ప్రతి శనివారం కమీషనర్ వద్ద సమావేశం ఉంటుందని, హయత్ నగర్ లో ఇల్లు కూలిపోయే వారికి నష్టపరిహారం అందించే విషయాన్ని చర్చిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ......



ఎల్బీనగర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై జోనల్ కమిషనర్ తో మధుయాష్కి గౌడ్ చర్చించారు. ఓటరు ఎన్యూమరేషన్ ఫామ్స్ కొంత వరకు తిరిగి రాకపోవడంపై అభిప్రాయాలు పంచుకున్నారు. చాలా మంది ఉదయం డ్యూటీలకు వెళుతున్నందున ఉదయం, సాయంత్రం సమయాల్లోనూ బీఎల్ఓ లు ఓటర్ల ఇంటికి వెళ్లేలా చూడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ తరపున బిఎల్ఎ లను పంపించి ఓటర్లలో అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ చేసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ ఎన్యూమరేషన్ శాతం పెంచేందుకు పార్టీ పరంగా ఏ సహాయం కావాలన్నా చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీలో "జలసిరి"

**- అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలంగౌడ్**



అబ్దుల్లాపూర్ మెట్, జూలై 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జలసిరి కార్యక్రమం భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలంగౌడ్ అధ్యక్షతన జలసిరి కార్యక్రమం అట్ట ఆసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట అనే నినాదంతో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు. నీటిసంరక్షణలో భాగస్వాములు కావాలని సూచించడం జరిగింది, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీరుభూగర్భ జలాలు పెంపొందించుకోవచ్చు అని పేరు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ అంతటి సుష్మా అశోక్ గౌడ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మాచగోని మహేందర్ ముదిరాజ్, బుర్ర శ్రీనివాస్, గడ్డమీది దశరథ, దీపిక నాగరాజ్, మంజుల నరసింహ, సునీత ఉపేందర్, మహిళా సంఘాలు, గ్రామప్రజలు పంచాయతీ సెక్రెటరీ తుల్జా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.